

ఆ బాలిక మైనరే!.. కేంద్రమంత్రి బండి సంజయ్ ఒప్పుకోలు

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



అమెరికా జర్నలిస్టులను అడ్డుకున్న చైనా.. ట్రంప్ పర్యటనలో గందరగోళం

పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 79 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 16-05-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## పోలవరం నిర్వాసితులకు

# రూ.306 కోట్ల ప్యాకేజీ

ఇళ్ల తాళాలు అందించిన సీఎం చంద్రబాబు

- పోలవరంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని తెలిపిన సీఎం చంద్రబాబు
- నిర్వాసితులకు నాలుగో విడతగా రూ.306 కోట్ల పరిహారం విడుదల
- 23 నెలల్లో నిర్వాసితులకు రూ.2,250 కోట్లు చెల్లించిన కూటమి ప్రభుత్వం
- చంద్రబాబు సీఎం అయ్యాకే తమకు న్యాయం జరుగుతోందన్న నిర్వాసితులు
- 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ



పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై తమ ప్రభుత్వానికి పూర్తి చిత్తశుద్ధి ఉందని, నిర్వాసితుల సంక్షేమం పట్ల ప్రత్యేక అభిమానంతో ఉన్నామని ముఖ్యమంత్రి

## పొరుగు రాష్ట్రం నేతతో నన్ను పోల్చవద్దు



- ★ అండగా ఉంటానన్న నేతలు ఆ రోజు పారిపోయారు: పవన్ కల్యాణ్
- ★ మంగళగిరిలో జనసేన ఉద్యమి సమావేశం
- ★ శస్త్రచికిత్స తర్వాత తొలిసారిగా సమావేశానికి విచ్చేసిన పవన్
- ★ జనసేన క్యాడర్ కు దిశానిర్దేశం
- ★ 2019లో తనను రెండు చోట్లా ఓడించారని వెల్లడి

ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న తర్వాత కోలుకున్న ఏపీ

## వాళ్లు ముగ్గురు 75 ఏళ్ల కుర్రాళ్లు

వాళ్లది పవర్ ఫుల్ కాంబో: మంత్రి నారా లోకేష్



- పుట్టపర్తిలో ఏఎంసీఏ స్టెల్త్ ఫైటర్ జెట్ ప్రాజెక్ట్‌కు భూమిపూజ
- మోదీ, రాజ్ నాథ్, చంద్రబాబు 75 ఏళ్ల కుర్రాళ్లు అంటూ లోకేష్ ప్రశంసలు
- వారిలో 25 ఏళ్ల యువకులు ఉన్నారని, వారి స్పీడ్ తట్టుకోలేమన్న లోకేష్
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ఐరన్ మ్యాన్‌గా అభివర్ణన

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్

## బ్రిటన్ తొలి బిలియనీర్ క్రీడాకారుడిగా డేవిడ్ బెక్‌హామ్

- సంపద విలువ రూ. 12,800 కోట్లు!
- బ్రిటన్‌లో తొలి బిలియనీర్ క్రీడాకారుడిగా డేవిడ్ బెక్‌హామ్
- భార్య విక్టోరియాతో కలిసి రూ. 12,800 కోట్లకు చేరిన సంపద
- ఇంటర్ మయామి క్లబ్, బ్రాండ్ ఎండార్స్‌మెంట్లు ప్రధాన ఆదాయ వనరులు
- మాంచెస్టర్ యునైటెడ్ సహ యజమాని జిమ్ రాట్‌క్లిఫ్ సంపదలో భారీ తగ్గుదల
- సండే టైమ్స్ స్పోర్ట్స్ రిచ్ లిస్ట్‌లో వెల్లడైన వివరాలు



ప్రపంచ ఫుట్‌బాల్ లెజెండ్, మాజీ మాంచెస్టర్ యునైటెడ్ స్టార్ డేవిడ్ బెక్‌హామ్ అరుదైన ఘనత సాధించారు. బ్రిటన్‌లో తొలి బిలియనీర్ క్రీడాకారుడిగా చరిత్ర సృష్టించారు. సండే టైమ్స్ 2026 రిచ్ లిస్ట్ ప్రకారం, బెక్‌హామ్, ఆయన భార్య విక్టోరియా సంయుక్త సంపద భారత కరెన్సీలో సుమారు - మిగతా 2 లో

## అమెరికా సెనేటర్ నోట హైదరాబాద్ చిలుకూరు టెంపుల్ మాట

- భారతీయులకు వీసాలు లభించడంపై ఎరిక్ స్మిత్ అక్కసు
- చిలుకూరు గుడిని 'వీసా కార్టెల్' అంటూ దుర్భాషలు
- అమెరికన్ల ఉద్యోగాలను భారతీయులు పొందుతున్నారంటూ అవగాహనారాహిత్య వ్యాఖ్యలు



అమెరికాలో భారతీయుల ఉద్యోగాలు, వీసాలపై అక్కడి సెనేటర్ ఎరిక్ స్మిత్ అక్కసు వెళ్లగక్కారు. పెద్ద టెక్ కంపెనీలు అమెరికా ఉద్యోగులను తొలగించి, వారి స్థానంలో ఇండియన్స్‌ను నియమించుకుంటున్నాయని ఆరోపించారు. హెచ్-1బీ, ఎల్-1, ఎఫ్-1 వీసాల వల్ల అమెరికా మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా - మిగతా 2 లో

## తమిళనాడు ఎన్నికల్లో విదేశీయుల దొంగ ఓట్లు

ఆపై పరారీకి యత్నం... అరెస్ట్!



- తమిళనాడు ఎన్నికల్లో దొంగ ఓట్లు వేసిన విదేశీయులు
- సుమారు 25 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపిన పోలీసులు
- వేలికి ఉన్న సిరా గుర్తుతో ఎయిర్‌పోర్టులో పట్టుబడ్డ వైనం
- అరెస్టయిన వారిలో శ్రీలంక, బ్రిటిష్, కెనడా పౌరులు

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో నకిలీ గుర్తింపు పత్రాలు ఉపయోగించి ఓటు హక్కు వినియోగించుకున్నారన్న ఆరోపణలపై - మిగతా 2 లో

## దిగుమతి సుంకం తొలగిస్తేనే

# టెక్స్‌టైల్ గట్టెక్కేది

ప్రధాని మోదీకి సీఎం విజయ్ లేఖ

- పత్తిపై 11శాతం దిగుమతి సుంకాన్ని రద్దు చేయాలంటూ ప్రధానికి సీఎం విజయ్ లేఖ
- టెక్స్‌టైల్ పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో ఉందని ఆవేదన
- ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతోందని ఆందోళన
- గత రెండు నెలల్లో పత్తి ధర 25 శాతం పెరిగిందని లేఖలో ప్రస్తావన
- సుంకం రద్దు చేస్తేనే పరిశ్రమ నిలదొక్కుకుంటుందని వెల్లడి



తమిళనాడులోని టెక్స్‌టైల్ పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో ఉందని, దానిని ఆదుకునేందుకు పత్తిపై ఉన్న 11 శాతం దిగుమతి సుంకాన్ని తక్షణమే తొలగించాలని ముఖ్యమంత్రి విజయ్..

## యూఏఈ పర్యటనలో ప్రధాని మోదీ

కీలక ఒప్పందాలపై సంతకాలు



- పశ్చిమాసియా సంక్షోభం వేళ యూఏఈలో ప్రధాని మోదీ పర్యటన
- ఇంధన భద్రత, ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమే ప్రధాన లక్ష్యం
- ఎల్పీజీ, పెట్రోలియం నిల్వలపై కుదిరిన కీలక ఒప్పందాలు
- భారత్‌లో 5 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు యూఏఈ అంగీకారం
- గుజరాత్‌లో షిప్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటుకు మరో కీలక ఎంఓయూ

పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలు, అంతర్జాతీయ ఇంధన సంక్షోభం నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో - మిగతా 2 లో

## ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ చాలా గొప్ప నాయకుడు, కానీ!



- కేసీఆర్ సీఎం అయ్యాక ప్రజలకు దూరమయ్యారన్న కవిత
- పరిపాలన కాలంలో కేసీఆర్ యంత్రంలా పని చేశారని వ్యాఖ్య
- అందుకే ఆయనకు ప్రజల భావోద్వేగాలు అర్థం కాలేదన్న కవిత

ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ చాలా గొప్ప వ్యక్తి అని,- మిగతా 2 లో

## 2034లో దేశ రాజకీయాల్లోకి

# అప్పటి వరకు నేనే సీఎం



తెలంగాణకు 2034 వరకు ముఖ్యమంత్రిగా ఉంటానని.. ఆ తర్వాత దేశ రాజకీయాల్లోకి వెళ్తానని సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ మీడియా సంస్థ ఏర్పాటు చేసిన కాంక్లేవ్‌లో ఆయన రాజకీయ, పాలనాపరమైన అంశాలపై సంచలన విషయాలు పంచుకున్నారు. గాంధీ కుటుంబానికి దేశం పట్ల అపారమైన విశ్వాసం ఉందని, అధిష్ఠానంతో తనకు ఎంతో చొరవ ఉందని తెలిపారు. టీడీపీ వీడే సమయంలోనూ చంద్రబాబును కలిసి స్వయంగా చెప్పి వచ్చానని, పార్టీలు మారినా నాయకుల మధ్య ఆ తరహా సత్సంబంధాలు ఉండటం అరుదని ఆయన గుర్తుచేసుకున్నారు. నేటి జనం స్విగ్గీ పాలిటిక్స్ కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడమే రాహుల్ గాంధీ లక్ష్యమని, కానీ వికారాబాద్ సభలో ప్రధాని బాధ్యతలు చేపట్టాలని తానే ఆయనను ఒప్పించానని వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థి రాహులేనని ధీమా వ్యక్తం చేశారు. 2034 వరకు సీఎంగా ఉంటూ పది శాతం జీడీపీని దేశానికి అందిస్తానని, ఆ తర్వాత తన అనుభవాన్ని దేశానికి పంచుతానని రేవంత్ స్పష్టం చేశారు.

**కొడుకును పోలీసులకు అప్పగించాలి**

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడి పోక్సో కేసు వ్యవహారంపై సీఎం రేవంత్

## నా పేరు వాడొద్దు

కోర్టును ఆశ్రయించిన బండి సంజయ్



- ★ పోక్సో కేసులో తన పేరును ఉపయోగించకుండా చూడాలని పిటిషన్
- ★ ఇప్పటి వరకు వాడిన వీడియోలు తొలగించేలా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి
- ★ తన కుమారుడి వివాదంలో తన పేరు ఉపయోగించకుండా ఉత్తర్వులివ్వాలన్న బండి సంజయ్

కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. పోక్సో కేసులో - మిగతా 2 లో

అఖండ భూమి
శనివారం 16-05-2026

## ఏడిఆర్ఎం కలిసిన బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి

తుగ్గలి లో గుంతకల్, మార్కాపురం రైలు నిలుపుదల కోరుతూ వినతిపత్రం





**తుగ్గలి మే 15 (అఖండ భూమి న్యూస్):** తుగ్గలి రైల్వే స్టేషన్‌లో గుంతకల్--మార్కాపురం ప్యాసింజర్ రైలుకు నిలుపుదల కల్పించాలని కోరుతూ బీజేపీ నేత నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం గుంతకల్ డీఆర్ఎం కార్యాలయంలో ఏడీఆర్ఎం శివప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ తుగ్గలి, మద్దికేర, పత్తికొండ మండలాల ప్రజలకు రైలు ఆగడం వల్ల ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు ప్రయాణ సౌకర్యం పొందడమే కాకుండా జొన్నగిరి గోల్డ్ మైన్స్, రంగనాథస్వామి ఆలయానికి వెళ్లే భక్తులకు కూడా ఇది అనుకూలంగా ఉంటుందని చెప్పారు. వినతిపత్రంపై స్పందించిన ఏడీఆర్ఎం శివప్రసాద్, తుగ్గలిలో రైలు నిలుపుదల అంశాన్ని రైల్వే బోర్డు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చక్రాల లక్ష్మన్నతో పాటు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పత్తికొండ రెవెన్యూ డివిజన్ సమస్యల పరిష్కారానికి దశలవారీ చర్యలు తీసు కోవాలి

డీసీసీ అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ



**పత్తికొండ మే 15 (అఖండ భూమి న్యూస్):** నూతనంగా పత్తికొండ రెవెన్యూ డివిజ నల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించి న ఒబులేసును శుక్రవారం మర్యాదపూ ర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజే సిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ప త్తికొండ నియోజకవర్గ ఇంచార్జి అడ్వకే ట్ క్రాంతి నాయుడు బోయ.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండ రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రజలు ఎదు ర్కొంటున్న పలు రెవెన్యూ సంబంధిత సమస్యలను ఆర్డీఓ గారి దృష్టికి తీసు కెళ్లినట్లు తెలియజేశారు.దేవనకొండ మండలం పొట్లపాడు గ్రామ వంతెన ని ర్మాణం మరియు పత్తికొండ ప్రధాన రహ దారి వెడల్పు వంటి సమస్యలు వారి దృష్టికి తీసుకువెళ్లారు.ముఖ్యంగా భూ సమస్యలు,పట్టాదారు పాస్‌బుక్కు,సర్వే పెండింగ్ అంశాలు,ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సేవల్లో జాప్యం వంటి సమస్య లను చర్చించి,వాటిని దశలవారీగా పరి ష్కరించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపా రు.అలాగే ప్రజలకు పారదర్శకంగా, వేగ వంతంగా సేవలు అందించే దిశగా అధి కారులు కృషి చేయాలని కోరినట్లు ఆ యన పేర్కొన్నారు.

## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 'కిశోరి వికాసం'కార్యక్రమం




**యర్రగొండపాలెం మే 15 (అఖండ భూమి న్యూస్):** ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని బోయలపల్లి మరియు అమానిగుడిపాడు సెక్టార్లలో "కిశోరి వికాసం" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. శుక్రవారం నాడు నిర్వహించిన ఈ కార్యక్రమం యర్రగొండపాలెం ప్రాజెక్ట్ సీడీపీఓ హేమలత భాస్కర్ ఆదేశాల మేరకు,బోయలపల్లి మరియు అమానిగుడిపాడు సెక్టార్ల సూపర్ వైజర్ ఏ.పద్మజ ఆధ్వర్యంలో నిర్వహించారు.బోయలపల్లి సెక్టార్ బోయలపల్లి గ్రామం, అమానిగుడిపాడు సెక్టార్ వాదంపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా "నా అవసరాలు మరియు మన సవాళ్లు"అనే ప్రధాన అంశంపై కిశోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్ వైజర్ ఏ. పద్మజ బాలికలను ఉద్దేశించి పలు కీలక విషయాలను వివరించారు. శారీరక,మానసిక మార్పులపై అవగాహన కిశోర ప్రాయంలో (టీనేజ్) బాలికలలో వచ్చే శారీరక, మానసిక మార్పులను ఎలా అర్థం చేసుకోవాలో వివరించారు.వ్యక్తిగత పరిశుభ్రత ఈ వయసులో బాలికలు పాటించాల్సిన ఆరోగ్య మరియు వ్యక్తిగత పరిశుభ్రత అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.పోషకాహారం ప్రాధాన్యత రక్తహీనత (ూఅవఎఖు) బారిన పడకుండా ఉండేందుకు ఐసీడీఎస్ ద్వారా అందించే పోషకాహార విలువలు, ఆకుకూరలు,గుడ్లు మరియు పౌష్టికాహారం తీసుకోవడం ఎంత అవసరమో తెలియజేశారు.సమాజంలో సవాళ్లు రక్షణ బాలికలు ఎదుర్కొంటున్న సామాజిక సవాళ్లు,బాల్య వివాహాల నివారణ,మరియు తమను తాము రక్షించుకోవడానికి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు, ఆయా గ్రామాల కిశోర బాలికలు,మహిళలు మరియు గర్భిణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చిల్లంగి కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా ప్రదోష పూజలు

--మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు





**కిర్లంపూడి, మే 15 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో వైశాఖ బహుళ త్రయోదశి,చతుర్దశి సందర్భంగా ప్రదోష పూజలు,మాస శివరాత్రి వేడుకలు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,అర్చకులు వెంకట శాస్త్రి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ప్రదోషకాలంలో నందీశ్వర స్వామివారికి విశేష పంచామృతాభిషేకం,పుష్పార్చన ,బిల్వార్చనతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం వైశాఖ బహుళ చతుర్దశి మాస శివరాత్రి సందర్భంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,21 రకాల అభిషేక ద్రవ్యాలతో విశేష పంచామృతాభిషేకం వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు గ్రామ ప్రజలు, శివభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అభిషేకాలను తిలకించి దివ్య దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి పరమేశ్వరుని అనుగ్రహం పొందారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,ఆలయ అర్చకులు వెంకట శాస్త్రి పాల్గొన్న భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కాట్రేనికోనలో ఘనంగాకాటన్ జయంతి



**కాట్రేనికోన మే 15 (అఖండ భూమి న్యూస్):** అపర భగీరథుడు సర్ ఆర్థర్ కాటన్ 223వ జయంతి ఉత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాట్రేనికోనలోని పాత తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉన్న కాటన్ విగ్రహానికి వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఆకాశం శ్రీనివాస్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోదావరి జిల్లాలకు కాటన్ మహాశయుడు చేసిన సేవలను కొనియాడారు. మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఓగూరు భాగ్యశ్రీ, పి ఎస్ఎన్ రాజు,బండారు ఏసు, గుబ్బల మణేశ్వరరావు, నల్ల రామకృష్ణ, సుంకర బుజ్జి, కముజు రాంబాబు, గువ్వాల సత్తిబాబు, వాసంశెట్టి రాజేశ్వరరావు, జంగా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆర్డీవోను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**పత్తికొండ మే 15 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ డివిజన్ ఆర్డీవో నూతనం గా బాధ్యతలు స్వీకరించిన చిన్న ఓబు లేష్ ను శుక్రవారం ఆర్డీవో కార్యాలయం లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ రా మకొండ వెంకటేష్ .జిల్లా అధ్యక్షులు బు రుజుల పులికొండ,గోపాలం ఉచ్చూర ప్ప,బొంతల నరసింహులు ఆధ్వర్యంలో ఆర్డీవో ను మర్యాదపూర్వకంగా కలిసి శాలవలు.పూలదండలు వేసి సన్మానిం చారు.అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ ప్రజలకు నిత్యం అం దుబాటులో ఉండి రెవెన్యూ పరంగా ఎ వరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప ర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉం టానని అన్నారు.ఈ సందర్భంగా ఎంఆ ర్పిఎస్ నాయకులు ఆర్డీవోకు కృతజ్ఞత లు తెలిపారు.ఈకార్యక్రమంలో ఎమ్మా ర్పీఎస్ నాయకులు లక్కసాగరం హను మంతు,ముత్యాలప్రసాద్,రామాంజనేయులు,సుధాకర్ తదితరులు పాల్గొ న్నారు

# అగ్రహారం భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం : ప్రత్తిపాటి

ఎండుగుంపాలెం రైతులకు ప్రత్తిపాటి హామీ.
గత పాలకుల దురాలోచనలు, దుర్మార్గాల వల్లే నేడు రైతులకు భూ కష్టాలు.
జగన్ అత్యాశవల్లే గ్రామాల్లో భూ సమస్యలు.
రాష్ట్రంలోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.
భూ సమస్యలపై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టారు
ప్రజాసమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహించిన ఎమ్మెల్యే.





**చిలకలూరిపేట మే 15 (అఖండ భూమి న్యూస్):** దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న అగ్రహారం భూముల సమస్యను పరిష్కరించి, వాటిని సాగుచేసుకుంటున్న రైతు కుటుంబాలకు న్యాయం చేస్తామని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు భరోసా ఇచ్చారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్రహారం భూముల సాగుదారులు తన దృష్టికి తీసుకొచ్చిన భూ సమస్యలపై ఆయన రెవెన్యూ అధికారులతో మాట్లాడారు.. రైతుల సమక్షంలోనే ఆర్డీవో, తహసీల్దార్ లకు పలు సూచనలు చేసిన ప్రత్తిపాటి.. సమస్య శాశ్వత పరిష్కారంపై వెంటనే దృష్టి సారించాలని ఆదేశించారు. సాగుదారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకొని, వారి హక్కులకు భంగం కలగకుండా సమస్యను పరిష్కరించాలన్నారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు.

**ప్రభుత్వంపై ప్రజా విశ్వాసం పెరుగుతోంది....**

గతంలో 2014-19 మధ్యలోనే నరసరావుపేట, చిలకలూరిపేట నియోజకవర్గాల్లోని అగ్రహారం భూముల సమస్యల్ని చాలావరకు పరిష్కరించామని, అక్కడక్కడ గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచిపోయిన వాటిపై ఇప్పుడు మరలా దృష్టి పెట్టామని ప్రత్తిపాటి చెప్పారు. ఎండుగుంపాలెం గ్రామ రైతులు నేడు ఈ సమస్యను తన దృష్టికి తీసుకొచ్చారని, వెంటనే రెవెన్యూ అధికారులతో మాట్లాడి త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలని ఆదేశించినట్టు తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కారం అవుతున్నందునే కూటమిప్రభుత్వంపై ప్రజల్లో నానాటికీ విశ్వాసం పెరుగుతోందన్నారు. అన్నీ సమస్యలు రాత్రికిరాత్రే పరిష్కారం కావని, వాటి తీవ్రత.. అడ్డంకులను బట్టి కొంత సమయం పడుతుందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.

**దురాలోచనలే వారిని ఓడించాయి గత పాలకుల దుర్మార్గాలు**

దురాలోచనలే వారికి చేటు చేశాయని, ప్రజలకు వారసత్వంగా, స్వార్జితంగా వచ్చిన భూముల్ని లాగేసుకునే కుట్రలకు తెరలేపినందునే జగన్ ను, ఆయన పార్టీని గత ఎన్నికల్లో చిత్తుగా ఓడించారని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. జగన్ అత్యాశకు పోయినందునే ఎప్పటికీ పరిష్కారం కాని విధంగా గ్రామాల్లో భూ సమస్యలు జఠిలంగా మారాయని, ప్రజల్లో కొట్లాటలు, ఆందోళనలకు ఆజ్యం పోశాయని ప్రత్తిపాటి తెలిపారు.

**వైసీపీ సృష్టించిన భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం..**

వైసీపీ ప్రభుత్వం సృష్టించిన భూ సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని, కొంత సమయం తీసుకున్నా.. భవిష్యత్ లో ఎక్కడా, ఎలాంటి సమస్యలు పునరావృతం కాకుండా, అన్నింటికీ శాశ్వత పరిష్కార మార్గం చూపాలన్నదే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా ముఖ్యమంత్రి ఇప్పటికే రెవెన్యూ యంత్రాగానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని ప్రత్తిపాటి చెప్పారు. సమయం వచ్చినప్పుడల్లా భూ సమస్యల పరిష్కారంలో పురోగతి, అధికారుల పనితీరుపై సీఎం సమీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, ముల్లా కరీముల్లా, మురకొండ మల్లిబాబు, జాలాది సుబ్బారావు, షేక్ మస్తాన్ వలి, మున్సిపల్ డిఇ అబ్దుల్ రహీమ్, సి.వి.ఏ.పి యూనిట్ యంగ్ ప్రొఫెషనల్ మొహమ్మద్ అలీ, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి అవసరాలు తీర్చే చెరువుల్ని ప్రజల ఆరోగ్య, ఆహ్లాద కేంద్రాలుగా మార్చండి : ప్రత్తిపాటి

రూ.3.26 కోట్లతో చేపట్టనున్న తాగునీటి చెరువుల ఆధునీకరణ పనులపై ప్రత్తిపాటి దిశానిర్దేశం.
సైకిల్, వాకింగ్ ట్రాక్ ల ఏర్పాటుతో పాటు, చిన్నారుల క్రీడలు..
పెద్దల వ్యాయామ కేంద్రాల ఏర్పాటుపై దృష్టి పెట్టండి.
పలు ప్రధాన చెరువుల్ని స్వయంగా పరిశీలించి, వాటి సుందరీకరణపై అధికారులకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే.





**చిలకలూరిపేట మే 15( అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని చెరువుల ఆధునీకరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని, ముఖ్యంగా మానుకొండవారిపాలెం రోడ్డులోని కోటమ్మ చెరువు, కెల్లంపల్లి చెరువుల్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, ప్రజల తాగునీటి అవసరాలతో పాటు. ఆరోగ్య, ఆహ్లాద కేంద్రాలుగా మార్చే చర్యలకు శ్రీకారం చుట్టాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. శుక్రవారం ఆయన పట్టణానికి చేరువలోని ప్రధాన చెరువుల్ని స్థానిక నాయకులతో కలిసి స్వయంగా పరిశీలించారు. అనంతరం వాటి అభివృద్ధిపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**ప్రజల ఆరోగ్యం కోసమే.. చెరువుల ఆధునీకరణ..**

చెరువులంటే సహజంగా తాగునీటి నిల్వ కేంద్రాలుగానే చూస్తామని, వాటి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, కట్టలపై వాకింగ్, సైకిల్ ట్రాక్ లు నిర్మించి, ఔషధ గుణాలు కలిగిన చెట్లు, పూల మొక్కలు నాటితే ప్రజలకు ఆరోగ్యంతో పాటు, ఆహ్లాదం కూడా అందించినట్లు అవుతుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. టీడీపీ ప్రభుత్వం పట్టణ ప్రజల ఆరోగ్యం కోసం గతంలో నగరవనాలు ఏర్పాటు చేస్తే, వైసీపీ ప్రభుత్వం వాటిని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. మహిళలు, చిన్నారులతో పాటు, వృద్ధుల ఆరోగ్య రక్షణ చర్యల్లో భాగంగానే పట్టణం చుట్టుపక్కల ఉన్న చెరువుల అభివృద్ధికి శ్రీకారం చుట్టామని ప్రత్తిపాటి చెప్పారు. చెరువుల యొక్క రెవెన్యూ రికార్డుల్ని క్షుణ్ణంగా పరిశీలించి, సమగ్రంగా సర్వేచేసి, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ప్రత్తిపాటి మున్సిపల్, రెవెన్యూ అధికారుల్ని ఆదేశించారు. చెరువుల్లోని పూడిక, కంప తొలగించి కట్టలను బలోపేతం చేసి, నడక, సైకిల్ మార్గాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆధునీకరించిన చెరువుల రక్షణ బాధ్యతల్లో భాగంగా అవసరమైన ప్రత్యేక భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయాలని, చెరువల సంరక్షణ బాధ్యతల్లో ప్రజల్ని కూడా భాగస్వాములను చేయాలని ప్రత్తిపాటి సూచించారు. సుందరీకరణ అనంతరం చెరువుల వద్ద ఎక్కడా చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు వేయడానికి వీల్లేదని, ప్రత్యేక డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. భవిష్యత్ లో బోటింగ్, ఓపెన్ జిమ్, లైబ్రరీ వంటి ఇతర సౌకర్యాల కల్పన అంశాన్ని కూడా పరిశీలించాలన్నారు. చెరువుల్ని పరిశీలించిన ప్రత్తిపాటి వెంట నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు మురకొండ మల్లిబాబు, కళ్ళి వీరారెడ్డి, మున్సిపల్ డిఇ అబ్దుల్ రహీమ్, ప్రజారోగ్యశాఖ ఏ.ఈ, జోనల్ ఆఫీసర్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్,డీజిల్ ధరలను తక్షణ మే తగ్గించాలి. ఏఐటియూసి




**పత్తికొండ మే 15 (అఖండ భూమి న్యూస్):** పెంచిన పెట్రోల్,డిజిటల్ నుతక్షణమే త గ్గించాలని నిరసిస్తూ శుక్రవారం స్థానిక నాలుగుస్తంభాల దగ్గర ఏఐటియుసి తా లూకా సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్య క్రమం నిర్వహించారు.ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షులు నెట్టికంటయ్య అధ్య క్షత వహించిన ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎన్.కృష్ణయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి.ఎం నభి రసూల్ లు హాజరై వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇష్టాను సారం గా పెంచుతున్న పెట్రోల్,డీజిల్ ధరల వ ల్ల సామాన్య,దినసరి కూలీలు,మధ్యత రగతి ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడు తున్నారు చమురు ధరల పెంపు ప్రభా వం కేవలం వాహన దారుల పైనే కాకుం డా,నిత్యావసర వస్తువుల రవాణా చార్జీ ల పెంపుకు దారితీస్తోంది.తద్వారా కూ రగాయలు,పప్పు దినుసులు వంటి ని త్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నం టుతున్నాయి.అంతర్జాతీయ మార్కెట్ లో ముడి చమురు ధరలు మారుతున్న ప్పటికీ,సామాన్యులకు ఎలాంటి ఉపశ మనం కలిగించకుండా ప్రభుత్వాలు ప న్నుల రూపంలో భారాన్ని మోపుతూనే ఉన్నాయన్నారు పెంచిన పెట్రోల్,డీజిల్ ధరలను తక్షణమే ఉప సంహరించుకో వాలి.పెంచిన ధరలను తగ్గించకపోతే, రాబోయే రోజుల్లో ప్రజలను ఏకం చేసి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కా ర్యక్రమాలు,ర్యాలీలు చేపడతామని వా రు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సి పిఐ మండల కార్యదర్శి యు.కారుమం చి.ఏఐటీయూసీ.తాలూకా కార్యదర్శి ఎం.రంగన్న.సిపిఐ పట్టణ కార్యదర్శి రా మాంజనేయులు.వృత్తి దారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.కారన్న,సిపిఐ మం డల సహాయ కార్యదర్శులు కె.పెద్ద వీర న్న,ఈ.గిడ్డయ్య గౌడ్ ఏఐటీయూసీ తా లూకా ఉపాధ్యక్షులు గుండు బాషా ఏఐ టీయూసీ తాలూకా సహాయ కార్యదర్శి ఎం.రాజప్ప,పట్టణ సహాయ కార్యదర్శి ఎం.కె.సుంకన్న సిపిఐ శాఖ కార్యదర్శు లురవి,శంకర్,నలకదొడ్డి ఉరుకుందు హమాలి,ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం.రాష్ట్ర వ్యాప్తంగా సహకారంతో సహకార సంఘాలు అబివృద్ధి.మ్యెల్యే కే ఈ.శ్యామ్ కుమార్





**పత్తికొండ మే 15 (అఖండ భూమి న్యూస్):** రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందు కే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంఘాలను బలోపేతం చేస్తున్నారని పత్తికొండ ఎ మ్మెల్యే కేఈ.శ్యామ్ కుమార్ అన్నారు. శుక్రవారం పత్తికొండ పట్టణంలోరూ.2 7.50 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రా థమిక సహకార సంఘం భవనాన్ని ఎ మ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్,సొసైటీ చై ర్మన్ రంగప్ప కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎ న్డీఏ కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్ అ భివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగు తోందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మో డీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమన్వయంతో రాష్ట్రంలో అభివృద్ధి కా ర్యక్రమాలు వేగంగాజరుగుతున్నాయని తెలిపారు.కూటమి ప్రభుత్వంలో అభి వృద్ధిని చూసి వైసీపీ నాయకులు అస త్య ప్రచారాలు చేస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు.గత వైసీపీ ప్రభుత్వం రై తుల కోసం పెద్దగా చేయలేదని,కానీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి న వెంటనే చంద్రబాబు నాయుడు "అ న్నదాత సుఖీభవ" పథకం కింద ప్రతి రై తుకు రూ.20 వేల ఆర్థిక సహాయం అం దించారని అన్నారు.అదేవిధంగా రైతు లకు సబ్సిడీపై డ్రిప్ పరికరాలు, వ్యవ సాయ పనిముట్లు అందజేస్తూ రైతు సం క్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నా రు.కేడీసీసీ జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో సహకార సంఘాల అ భివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకుంటు న్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చంద్ర బాబు నాయుడు రైతు పక్షపాతి అయి తే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతు ద్రోహి అని ఎమ్మెల్యే విమర్శించారు.అనంతరం బ్యాంకు ఆవ రణలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సాం బశివారెడ్డి.ప్రమోద్ కుమార్ రెడ్డి.వెంక టపతి.చందోలి తిరుపాల్.కడవల సు ధాకర్,కార్యకర్తలు,సహకార సంఘం సభ్యులు,రైతులు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.

# కాటన్ దొర సేవలు చిరస్మరణీయం,చొప్పెల్లలో ఘనంగా కాటన్ దొర జయంతి ఎమ్మెల్యే బండారు జన్మదిన వేడుకలు





**ఆలమూరు,మే 15(అఖండ భూమి న్యూస్):** అపర భగీరథుడిగా గుర్తింపు పొందిన సర్ ఆర్థర్ కాటన్ సేవలు చిరస్మరణీయమని, కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేస్తున్న కృషి మరువలేనిదని నాయకులు కొనియాడారు. ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో శు క్రవారం సర్ ఆర్థర్ కాటన్ దొర జయంతి వేడుకలు, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు జన్మదిన వేడుకలు డీసీ చైర్మన్ మర్ల గోపాలస్వామి ఆధ్వర్యంలో కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా చొప్పెల్ల గ్రామంలో వేంచేసియున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే సంపూర్ణ ఆయురారోగ్యాలతో ప్రజలకు మరింత సేవ చేయాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం కాటన్ దొర జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. గోదావరి జలాలను వినియోగించి బీడు భూములను సస్యశ్యామలం చేసి రైతాంగానికి జీవనాధారంగా నిలిచిన మహనీయుడు కాటన్ దొర అని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఆయన సేవలు తరతరాలకు ఆదర్శమని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు జన్మదినాన్ని పురస్కరించుకుని భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ, స్వీట్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ప్రశంసించారు. గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎమ్మెల్యే ముందుంటున్నారని పేర్కొన్నారు. "ఒకరు అపర భగీరథుడు అయితే.. మరొకరు అభివృద్ధి ప్రదాత" అంటూ కాటన్ దొర, ఎమ్మెల్యే బండారు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నైనాల శ్రీరామ చంద్రమూర్తి, జాంపోలు వెంకట్రావు,ఆకుల అన్నవరం,బళ్ల హరికృష్ణ, మద్ది సతీష్,సుంకర కామరాజు, మద్ది పట్టాభిరామయ్య,ఆళ్ళ దుర్గరావు, అందే శ్రీనివాస్,కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలోఘనంగా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఒడి బియ్యం కార్యక్రమం





**అనంతపురం ( ఎబి నెట్వర్క్ ) మే 15 (అఖండ భూమి న్యూస్):** అనంతపురం కు చెందిన సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 54 శుక్రవారాలు జరగనున్న ఒడిబియ్యం కార్యక్రమం తొమిదవ వారం శ్రీ రాజరాజేశ్వరి దేవాలయంలో అమ్మవారికి ఘనంగా జరిగిందిలి . పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని లలితా సహస్రనామ పారాయణం నిమ్మకాయ , దీపాలతో పూజ ఖడ్గమాల , మణిదీప వర్ణన, కనకదార శోత్రంమొదలగు పూజలు నిర్వహించారు. అనంతరం చతుర్దశి మీ పురస్కరించుకొని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి ఒడి బియ్యం పెట్టినారు. ఒడి బియ్యం జరగని ఒకరికి , సాయి ట్రస్ట్ మహిళలకు ఓడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు 54 వారాలకు ఆర్థిక సహాయాన్ని శ్రీమతి రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సాయం అందిస్తున్నారు.ఆలయ నిర్వాకులు శాశ్వత ధర్మకర్త ఎం.రామకృష్ణ అర్చకులు జనార్దన్ స్వామి అమ్మ వారి కార్యక్రమాన్ని శాస్త్రోతంగా నిర్వహించినారనీ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లిసేవకర్త రుక్మిణి ,సాయి ట్రస్ట్ బృందంరాఘవేంద్ర,, కే వి ఎస్ ప్రకాష్ , ఏ వి ఎస్ రాధిక భువన ,పల్లవి అధిక సంఖ్యలో మహిళలులి పాల్గొన్నారు

## నిరుపేద విద్యార్థులకు వరం.. ప్రభుత్వ గ్రంథాలయాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 15 (అఖండ భూమి న్యూస్);** నిరుపేద విద్యార్థులతో పాటు పుస్తక పాఠకులకు వరంగా ప్రభుత్వ గ్రంథాలయాలు, మెరుగైన సౌకర్యాలతో పాటు అందరికీ అందుబాటులో ఉంచేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం దోమకొండ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ఎడ్యుకేషన్ డే సందర్భంగా పుస్తక ప్రదర్శన నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడారు. గతంలో మాదిరిగా కాకుండా ప్రతి ఒక్క విద్యార్థికి మెరుగైన మెటీరియల్స్ పుస్తకాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత లవారికి , నిరుపేద పట్టణ ప్రాంత ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండే విధంగా గ్రంథాలయాలను తీర్చిదిద్దినట్లు తెలిపారు. అన్ని వసతులతో పాటు గ్రంథాలయ ప్రాముఖ్యత పుస్తక పఠన గురించి లీడర్స్ కు మోటివేషన్ స్కిల్స్ వారికి వివరించారు. పోటీ పరీక్షల కోసం సిద్ధపడే వారికి మోటివేషన్ స్కిల్స్ పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఐరేణి నరసయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యులు తీగల తిరుమల గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంశీకృష్ణ, నల్ల శ్రీనివాస్, కదిరి గోపాల్ రెడ్డి, షమ్మీ, నరసింహులు, గ్రంథాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇర్రిపాక శివకేశవుల ఆలయంలో ప్రతి శనివారం శ్రీవారి లడ్డు ప్రసాద విక్రయం ప్రారంభం

### భక్తులకు తిరుమల తీరులోనే ప్రసాద సౌలభ్యం -- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లాజగ్గంపేట, మే 15 (అఖండ భూమి న్యూస్):** భక్తి భావన ఉట్టిపడే శుభవార్త! కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం, ఏలేరు నది తీరాన కొలువైన పుణ్యక్షేత్రం ఇర్రిపాక శ్రీ భ్రమరాంబికా సమేత శ్రీ మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి కొలువైన శివ కేశవుల ఆలయంలో ఇకపై ప్రతి శనివారం తిరుమల తిరుపతి దేవస్థానం వారి శ్రీవారి లడ్డు ప్రసాదం భక్తులకు అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ వెల్లడించారు. జగ్గంపేట రావులమ్మ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తిరుమల నుండి ప్రత్యేక వాహనంలో చేరుకున్న పవిత్ర లడ్డు ప్రసాదాన్ని ఆయన భక్తిశ్రద్ధలతో ప్రదర్శించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, "తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలో ఉన్న ఇర్రిపాక శివకేశవుల క్షేత్రంలో ఇకపై ప్రతి శనివారం భక్తులు తిరుమలలో లభించే అదే రేటుకు శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని ఇక్కడే పొందవచ్చు. ఈ అరుదైన అవకాశాన్ని భక్తులంతా సద్వినియోగం చేసుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, ఇరిగేషన్ ఈఈ రాజేశ్వరావు, వేములకొండ జోగారావు, దాపర్తి సీతారామయ్య, పిలా మహేష్, గళ్ళ శ్రీను, గళ్ళ అప్పలరాజు, ముర సత్తిబాబు, హరి గోపాల్ తదితర ప్రముఖులు పాల్గొని భక్తి పారవశ్యంలో మునిగితేలారు.

**గమనిక:** తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం ఇక దూర ప్రయాణం లేకుండా, మీ ఊరి గడప వద్దే. ప్రతి శనివారం ఇర్రిపాక శివకేశవుల ఆలయంలో భక్తులకు దర్శనమివ్వనుంది.

## బాలికలు మానసిక ధైర్యంతో ముందుకు సాగాలి







**పుల్లల చెరువు మే 15 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండలంలోని పెద్ద పి ఆర్సీ తండా అంగన్‌వాడి కేంద్రంలో కిషోర్ వికాసం కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కె.వి. సుబ్బమ్మ మాట్లాడుతూ సమాజంలో బాలికలు తమ హక్కులను తెలుసుకుని ధైర్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.బాలికల సమగ్ర అభివృద్ధి, ఆరోగ్యం, విద్య, భద్రత, నాయకత్వ లక్షణాల పెంపుదల లక్ష్యంగా పనిచేయాలని తెలియజేసారు. ప్రతి బాలికకు జీవించే హక్కుతో పాటు తన భావాలు, అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచే అవకాశం ఉండాలని అన్నారు.కిషోర్ వికాసం వంటి కార్యక్రమాలు బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు నాయకత్వ లక్షణాలను వెలికి తీసేందుకు దోహదపడతాయని తెలిపారు.అలాగే యౌవన దశలో బాలికలు ఎదుర్కొనే శారీరక, మానసిక, సామాజిక సవాళ్లపై అవగాహన కలిగి ఉండటం ఎంతో ముఖ్యమని చెప్పారు. విద్యతో పాటు ఆరోగ్యం, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, భద్రత అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. చిన్న వయస్సులోనే సరైన మార్గదర్శనం లభిస్తే బాలికలు ఉన్నత లక్ష్యాలను సాధించగలరని అభిప్రాయపడ్డారు.హోమియోపతి వైద్యుడు డాక్టర్ డి. యాకోబు మాట్లాడుతూ బాలికలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.యౌవన దశలో వచ్చే మార్పులను భయపడకుండా అర్థం చేసుకుని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని తెలిపారు.మానసిక ధైర్యం, సానుకూల ఆలోచనలు, క్రమశిక్షణతో ముందుకు సాగితే జీవితంలో మంచి అవకాశాలు సాధించవచ్చన్నారు.బాలికల హక్కులు, విద్య ప్రాధాన్యత, బాల్య వివాహాల నివారణ, ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు రాజేశ్వరి, శంకరి బాయి, ఆశా కార్యకర్తలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

## ఇల్లు లేని వారికి ఇందిరమ్మ కేటాయించడమే రేవంత్ సర్కార్ లక్ష్యం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 14 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా దోమకొండ ఇల్లు లేని నిరుపేదలకునిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించడమే రేవంత్ రెడ్డి సర్కార్ లక్ష్యం అని మాజీ జెడ్పిటిసి తిరుమల్ గౌడ్ అన్నారు. సొంతింటి కల సాకారం ఇందిరమ్మ ఇళ్ల తో పేదల గూడు భద్రం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ పథకం నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపుతోంది. ఈ పథకం ద్వారా మంజూరైన గృహాలు కేవలం గోడలు మాత్రమే కాదు, నిరుపేదల ఆత్మగౌరవానికి ప్రతీక లని స్థానిక నాయకులు పేర్కొంటున్నారు. ఉగ్రవాయి నర్సవ - పెద్దబాలనర్సు దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం దోమకొండ మండల కేంద్రంలో మాజీ జెడ్పీటీసీ తీగల తిర్మల్ గౌడ్ వస్త్రాలు సమర్పించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత గూడు కల్పించడం.సంక్షేమ పథకాల అమలు చేస్తామని తెలిపారు గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన మాజీ జెడ్పీటీసీ తీగల తిర్మల్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ప్రత్యేక చొరవతో దోమకొండ మండల కేంద్రంలో గణనీయంగా 161 ఇళ్లు మంజూరయ్యాయి. మార్కౌట్ 158, బేస్మెంట్ 131, గోడలు 89, స్లాబ్ లెవెల్ 55, కంప్లీట్ అయినవి 15 అని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో సంక్షేమ ఫలాలు నేరుగా లబ్ధిదారులకు చేరుతున్నాయి. పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వంమని నిరుపేదల కష్టాలను గుర్తించి వారికి శాశ్వత నివాసం కల్పించడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ వేడుకలో లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్, గోపాల్ రెడ్డి ఏఎంసి డైరెక్టర్, అడేం శంకర్ రెడ్డి, అబ్ర బోయిన రాజు, నల్లపు శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ నర్సింలు, షమ్మీ , బత్తిని సిద్ధరాములు, మురళి, నిమ్మ బాలరాజు,తదితరులు ఉన్నారు.

## మంత్రి నారా లోకేష్ పర్యటన ప్రాంతాలను, ఏర్పాట్లను పరిశీలించిన నేతలు, అధికారులు





**జగ్గంపేట, గండేపల్లి, కాకినాడ జిల్లా, మే 15 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఈనెల 18, 19 తేదీల్లో జగ్గంపేట నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను ఈరోజు సంబంధిత నేతలు, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లోకేష్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రవితేజతో కలిసి స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్, డీఎస్పీ తిలక్, ఇరిగేషన్ ఈఈ రాజేశ్వరావు, సీఏ తిరుపతిరావు తదితరులు పర్యటన జరిగే ప్రాంతాలను సందర్శించారు.

**పరిశీలించిన ప్రాంతాలు:**

1. రాత్రి బస ప్రదేశం: లోకేష్ రాత్రి బస చేసే పరిణయం ఫంక్షన్ హాల్‌ను పరిశీలించి భద్రత, సౌకర్యాలపై అధికారులకు సూచనలు చేశారు.
2. రైతులతో ముఖాముఖి: రైతులతో సమావేశం నిర్వహించే పామాయిల్ తోటను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు.
3. తాళ్లూరు లిఫ్ట్ శంకుస్థాపన స్థలం: రూ. 52 కోట్లతో నిర్మించనున్న తాళ్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ శంకుస్థాపన చేయనున్న ప్రదేశానికి వెళ్లి జరుగుతున్న పనులు, పైలాన్ నిర్మాణ పనులను పరిశీలించారు. అదే ప్రాంతంలో నిర్వహించే బహిరంగ సభకు అనువైన స్థలాన్ని కూడా పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, "మంత్రి నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేసేందుకు పోలీస్ శాఖ, లోకేష్ ప్రోగ్రాం కమిటీ సభ్యులతో కలిసి ప్రతి ఏర్పాటును క్షుణ్ణంగా పరిశీలించాం. రైతుల సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధికి ఈ పర్యటన దోహదపడుతుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, మండపాక అప్పన్న దొర, వేములకొండ జోగారావు, పిల మహేష్, దాపర్తి సీతారామయ్య, నలమాటి ఆనంద్, గండేపల్లి ఎండిఓ హరికృష్ణ సత్యారెడ్డి, గండేపల్లి, జగ్గంపేట, కిర్లంపూడి ఎస్సైలు శివనాగబాబు, రఘునాథరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేసిన తహాశీల్దార్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాసులు



**త్రిపురాంతకం మే 15 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం శ్రీశ్రీ కళావేదిక జాతీయ సమన్వయకర్త గొట్టిముక్కుల నాసరయ్య ఆధ్వర్యంలో స్థానిక తహాశీల్దార్ విజయభాస్కర్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాసులు చేతుల మీదుగా 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేశారు. రాజమహేంద్రవరం గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ వేదికగా జూన్ 6, 7 తేదీల్లో జరుగుతున్నాయని, ఈ సందర్భంగా తహాశీల్దార్ విజయ భాస్కర్ మాట్లాడుతూ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలు తెలుగు భాష గొప్పదనాన్ని ప్రపంచానికి చాటుతాయని, తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను యువతకు పరిచయం చేసే వేదికగా ఈ మహాసభలు నిలుస్తున్నాయని, మన మాతృభాష అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. తెలుగుభాషకు గౌరవం తీసుకొచ్చే ఈ మహాసభలు విజయవంతం కావాలని కోరుకుంటున్నాను. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలు విద్యార్థుల్లో తెలుగు పట్ల ఆసక్తిని పెంచుతున్నాయని, తెలుగు సాహిత్యంలోని విలువలను తెలుసుకునే మంచి అవకాశం ఈ మహాసభలని, మన భాషను ప్రేమించి, పరిరక్షించడం ప్రతి విద్యార్థి బాధ్యత. తెలుగు భాష వైభవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటే ఈ మహాసభలు చిరస్మరణీయంగా నిలవాలని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు భాష, తెలుగు వైభవం, తెలుగు సంస్కృతి, తెలుగు కళలకు పూర్వ వైభవం తీసుకురావటానికి శ్రీశ్రీ కళావేదిక నిరంతరం చేస్తున్న సాహిత్య సేవలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏడుకొండలు, రామాచారి, రాఘవ, చాందువలి, సాల్మన్, విఆర్ఓ గురువారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కళాభారతిలో ఘనంగా అలింకో సహాయక పరికరాల పంపిణీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 15 (అఖండ భూమి న్యూస్);** స్థానిక కళాభారతి ఆవరణలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన అలింకో సహాయక పరికరాల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు అవసరమైన వివిధ రకాల సహాయక పరికరాలను పంపిణీ చేశారు. అనంతరం మున్సిపల్ ఛైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ. వికలాంగ విద్యార్థుల విద్యాభివృద్ధికి, వారు దైనందిన జీవితంలో ఎవరిపైనా ఆధారపడకుండా స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి చర్యలు ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఈ పరికరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మద్ది చెంద్రకాంత్ రెడ్డి, కౌన్సిలర్ గ్యార అఖిల , డిఇఓ రాజు, ఎంఈఓ ఎల్లయ్య ,పోషమ్మ, నాగవేందర్, పూర్ణ చెందర్, వేణు శర్మ, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## యశ్వంత్ కృష్ణ వినయ్ మొదటి పుట్టినరోజు సందర్భంగా అన్నా క్యాంటీన్ లో అన్నదాన కార్యక్రమం



**జగ్గంపేట, మే 15 (అఖండ భూమి న్యూస్):** టీడీపీ యువనేత బోదిరెడ్డి చక్ర రావు మేనల్లుడు, జే కొత్తూరు గ్రామానికి చెందిన బొల్లి సత్యవేణి కుమారుడు యశ్వంత్ కృష్ణ వినయ్ మొదటి పుట్టినరోజు సందర్భంగా ఈరోజు జగ్గంపేట గోకవరం రోడ్డులోని అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బోదిరెడ్డి చక్ర రావు మాట్లాడుతూ, "మా ప్రియతమ నాయకులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యేలి జ్యోతుల నెహ్రూలి, కాకినాడ జిల్లా టీడీపీ యువ నాయకులు జ్యోతుల నవీన్ ఆశీస్సులతో, వారి సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించాము" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లి రమేష్, బొల్లి సత్యవేణి, బోదిరెడ్డి చక్రి, పిల ప్రసాద్ తదితర కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## బెల్లంపల్లిబస్తీలో 1వ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో కాంటాక్ట్ సర్చ్







**బెల్లంపల్లి మే 15(అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ పర్యవేక్షణలో శు క్రవారం తెల్లవారు జామున బెల్లంపల్లి 1వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బెల్లంపల్లిబస్తీ ప్రాంతంలో ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో 'కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం'నిర్వహించారు.ఇందులో భాగంగా బస్తీలోని అనుమానిత ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ప్రాంతానికి కొత్తగా వచ్చిన వ్యక్తుల వివరాలను సేకరించడంతో పాటు,సరైన ధ్రువపత్రాలు లేని 50ద్విచక్ర వాహనాలు,అలాగే 06 ఆటోలను సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ...ప్రజల భాగస్వామ్యంతోనే సంపూర్ణ నేర నిర్మూలన సాధ్యమన్నారు.బస్తీలో అపరిచితులు,నేర చరిత్ర కలిగిన వారు ఆశ్రయం పొందుతున్నట్లు అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు రహస్యంగా సమాచారం అందించాలని కోరారు.యువత గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.కాలనీల స్వీయరక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, ఇందుకు పోలీసుల పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి,డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో 20 మంది పోలీస్ అధికారులు,సిబ్బంది అలాగే బస్తీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

అఖండ భూమి

శనివారం 16-05-2026

# కిర్లంపూడి మండలంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్లో పాల్గొన్న డిఈవో పి రమేష్

విద్యార్థులకు ఉచిత కిట్లు,మధ్యాహ్న భోజన పథకంపై అవగాహన

ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పన

మధ్యాహ్న భోజనం,ఉచిత కిట్లపై వివరణ

ఎన్రోల్మెంట్ డ్రైవ్లో 10 మంది విద్యార్థుల నమోదు

ఎంఈఓలు టి జోసెఫ్,ఎం చిన్నారావు





**కిర్లంపూడి,(అఖండభూమి మే 15 న్యూస్ ):** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం జగపతినగరం పంచాయతీ పరిధిలో శుక్రవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు.జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపుపై ప్రత్యేక అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి ప్రత్యక్షంగా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్యాబోధన జరుగుతోందని,వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు.అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు,సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పథకం ద్వారా మూడు జతల యూనిఫామ్లు,స్కూల్ బ్యాగ్,ఒక జత బూట్లు,రెండు జతల సాక్సులు,ఒక బెల్టు,టెక్స్ట్ పుస్తకాలు,నోటు పుస్తకాలు తదితర వస్తువులతో కూడిన కిట్లు ఉచితంగా అందిస్తున్నట్లు వివరించారు.ఈ అవకాశాలను వినియోగించుకొని పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.ఈ ఎన్రోల్మెంట్ డ్రైవ్లో 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు మొత్తం 10 మంది విద్యార్థులను వివిధ పాఠశాలల్లో చేర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుడాల రాంబాబు,చదరం చంటిబాబు,కిర్లంపూడి మండలం ఎంఈఓ-1 టి జోసెఫ్,ఎంఈఓ-2 ఎం చిన్నారావు,మద్రా అప్పారావు,క్లస్టర్ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు,ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, సిఆర్పీలు,పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు,మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే సమస్యలను పరిష్కార దిశగా కృషి చేస్తాను

దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యురాలు కొంకా రాధా వెల్లడి



**మాచవరం మే 15 (అఖండ భూమి న్యూస్):** నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు ఆదేశాల మేరకు గురజాల నియోజకవర్గం దాచేపల్లి మండలంలోని నడికుడి రైల్వే స్టేషన్ ను శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యురాలు కొంకా రాధా సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు తన దృష్టికి తీసుకొచ్చినట్లు రాధా తెలిపారు. ఈ సందర్భంగా రాధా స్టేషన్ సందర్శిస్తున్న సమయం లో కొన్ని సమస్యలను తాను గమనించినట్లు రాధా విలేకరులకు తెలిపారు. ముఖ్యంగా ప్లాట్ఫారమ్ నెం.2 మరియు 3ల రీనోవేషన్ పనుల కోసం ప్లాట్ఫారమ్ను తొలగించడం వల్ల, ఆ వైపున రైళ్లు ఆగిన సమయంలో వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గమనించాం అని అన్నారు. ఈ విషయాన్ని సంబంధిత రైల్వే అధికారుల దృష్టికి వెంటనే తీసుకువెళ్తామన్నారు. అదేవిధంగా స్టేషన్లోని స్టాల్స్లో నీటి బాటిళ్లు ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్న విషయాన్ని రాధా గుర్తించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను రాధా కోరడం జరిగింది. నడికుడి ఇండస్ట్రియల్ ఏరియా కావడంతో, స్థానిక ప్రజల సౌకర్యార్థం కొన్ని ముఖ్యమైన రైళ్లకు స్టాపేజీలు కల్పించాలని ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు విజ్ఞప్తి చేసినట్లు ఆమె తెలిపారు. ఆ అంశాన్ని కూడా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు దృష్టికి తీసుకెళ్లి, వారి ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని రాధా ఎంఆర్పిఎస్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాధా విలేకరులతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఎక్కడ సమస్య ఉన్నా వెంటనే స్పందించాలని ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తమకు ఎప్పటికప్పుడు సూచిస్తున్నారని రాధా విలేకరులకు తెలిపారు. వారిని ఆదర్శంగా తీసుకుని సమస్య ఎక్కడ ఉన్నా అక్కడే పరిష్కార దిశగా పని చేయడం కూటమి నాయకుల ప్రధాన కర్తవ్యం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త రాము, రైల్వే అధికారి కృపాకర్, స్టేషన్ మేనేజర్ కుందన్ కుమార్, ఇంటెలిజెన్స్ ఎస్ఐ ప్రసాద్, కూటమి నాయకులు ఫ్యాషన్, జొన్నలగడ్డ మణికంత, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాతంగి సత్యానందం, ఎమ్మార్పీఎస్ దాచేపల్లి మండల కన్వీనర్ వెల్పుల మహేష్, జంగాల అమర్దీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ పేదలపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం ఆపాలి

సాగుభూముల్లో ఫారెస్ట్ అధికారుల జోక్యం



**రంపచోడవరం నియోజకవర్గం, మే 15 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా మారేడుమిల్లి మండలం జి.ఎం.వలస గ్రామంలో వారసత్వంగా సంక్రమించిన సాగుభూములను సాంప్రదాయ పద్ధతిలో సాగుకు సిద్ధం చేసుకుంటున్న ఆదివాసీ రైతులపై ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా వ్యవహరించారని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తీవ్రంగా ఖండించారు.

**వ్యవసాయ పనిముట్లు స్వాధీనం**

తొలకరి వానలతో వ్యవసాయ పనులు ప్రారంభించిన కోయ తెగకు చెందిన ఆదివాసీలు తుప్పలు, డొంకలు తొలగిస్తూ సాగుకు భూములను సిద్ధం చేస్తుండగా ఫారెస్ట్ అధికారులు అక్కడికి చేరుకుని రైతులను భయభ్రాంతులకు గురిచేసి వ్యవసాయ యంత్ర పనిముట్లను స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు.



**కలప స్మగ్లర్లపై చర్యలు ఎందుకు లేవు?**

అడవుల్లో అక్రమంగా చెట్లు నరికి కలప రవాణా చేస్తున్న స్మగ్లర్లపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు వారిపై కేసులు నమోదు చేయకుండా అమాయక ఆదివాసీలపై ఒత్తిడి తెచ్చి అక్రమ కేసులు పెట్టేందుకు ప్రయత్నించడం అన్యాయమని మండిపడ్డారు.

**ఆదివాసీల హక్కులను కాలరాస్తున్న అధికారులు**

1917, 1959, 1/70 భూమి చట్టాలు, పెసా చట్టం--1996, అటవీ హక్కుల చట్టం--2006తో పాటు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్--21 ఆదివాసీల జీవన హక్కులను రక్షిస్తున్నప్పటికీ ఫారెస్ట్ అధికారులు వాటిని పట్టించుకోవడం లేదని విమర్శించారు.

**స్మగ్లర్లపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేయాలి**

అక్రమ కలప రవాణాకు పాల్పడుతున్న స్మగ్లర్లపై వెంటనే నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీ ఆదివాసీ జేఏసీ డిమాండ్ చేసింది.

**సీజనల్ పర్మిషన్లపై విచారణ జరపాలి**

కలప స్మగ్లర్లకు సీజనల్ పర్మిషన్లు ఇస్తున్న ఫారెస్ట్ అధికారుల పాత్రపై ఉన్నతస్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జేఏసీ కోరింది.

**తప్పుడు కేసులు పెడితే ఆందోళనలు**

ఆదివాసీలపై అక్రమ కేసులు నమోదు చేయడం, సాగుభూముల్లో జోక్యం కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని ఏపీ ఆదివాసీ జేఏసీ హెచ్చరించింది.

# విద్యార్థుల నమోదు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి-డీఈవో పిల్లి రమేష్

మండలంలో 489 మందిలో 251 మంది విద్యార్థుల చేరిక

డ్రాపవుట్ విద్యార్థుల గుర్తింపు,తిరిగి పాఠశాలల్లో చేర్పుపై ప్రత్యేక దృష్టి

ఎంఈఓ కార్యాలయంలో ఎన్రోల్మెంట్ పురోగతిపై సమీక్ష చేసిన డీఈవో



**ప్రత్తిపాడు, మే 15 (అఖండ భూమి న్యూస్):** "బడి పిలుస్తోంది " కార్యక్రమంలో భాగంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరిక ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్ సూచించారు.శుక్రవారం ప్రత్తిపాడు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఆయన ఇప్పటివరకు జరిగిన ఎన్రోల్మెంట్ వివరాలను ఎంఈఓ రాజబాబు, హెచ్ఎంలు, సీఆర్పీలతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 11,932 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాల్సి ఉండగా ఇప్పటివరకు 5,025 మంది విద్యార్థులను నమోదు చేసినట్లు తెలిపారు.ఇంకా 6,907 మంది విద్యార్థులను చేర్పించాల్సి ఉందని,ఇప్పటివరకు 52 శాతం నమోదు పూర్తయిందని చెప్పారు.అలాగే ప్రత్తిపాడు మండలంలో 489 మంది విద్యార్థులను నమోదు చేయాల్సి ఉండగా 251 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించినట్లు వెల్లడించారు.పై చదువులకు వెళ్లే 130 మంది విద్యార్థుల వివరాలు కూడా ఉన్నాయని తెలిపారు. డ్రాప్ అవుట్లో ఉన్న విద్యార్థుల వివరాలను సేకరించి వారిని తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిసిఈబి సెక్రటరీ వెంకట్రావు,ఎంఈఓ-2 వై. అచ్చిరాజు,పెద్దిపాలెం, ప్రత్తిపాడులంపకలోవ హెచ్ఎంలు ప్రతాప్ రెడ్డి,జాన్ ప్రసాద్,వాణిప్రభ,సీఆర్పీ ఎంఆర్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎలిపే రాంజీ ప్రసాద్,సీఆర్పీలు గంగారావు,భాష,మల్లేష్,ఉపాధ్యాయులు ఎం వి అప్పారావు,కె లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల తగ్గింపు

నిరసనగా రేపటి నుండి విధులు బహిష్కరణ...



**దేవనకొండ, మే 15 (అఖండ భూమి న్యూస్):** దేవనకొండ గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న వివిధ రకాల కార్మికులకు ఇటీవల గ్రామ పంచాయతీ అధికారుల పంపిన వేతనాల ప్రతిపాదనను మరింతగా తగ్గిస్తూ కార్మికులకు అన్యాయం చేసే పద్ధతుల్లో వేతనాల ప్రతిపాదన ఉన్నందున రేపటినుండి విధులు బహిష్కరిస్తున్నామని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఇనాయతుల, రామాంజనేయులు ,దేవా లు పేర్కొన్నారు... శుక్రవారం నాడు ఈ మేరకు గ్రామపంచాయతీ కార్యదర్శి రాముడు గారికి విధులు బహిష్కరిస్తున్నట్లు వ్రాతపూర్వకంగా తెలియజేశారు ఈ కార్యక్రమం సందర్భంగా హాజరైన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్ సిఐటియు మండల కార్యదర్శి అశోక్ లు మాట్లాడుతూ ఏదైనా రంగంలో గానీ సంస్థల గాని పనిచేసే కార్మికులకు సంవత్సరంకు రెండు సంవత్సరాల కు వేతనాలు పెంచే ప్రతిపాదన ఉంటుంది కానీ ఉన్న వేతనాలకు కోత కోసి తగ్గించి ఇస్తామని చెప్పడం బహుశా గ్రామ పంచాయితీలోనే జరుగుతుందని విమర్శించారు .చాలా క్లిష్టమైన, అసహ్యకరమైన, అభ్యంతరకరమైన పనులు చేసే పారిశుద్ధ కార్మికులకు వారి పనికి తగ్గ వేతనం ఇవ్వాలని అదేవిధంగా నీటి సరఫరా, విద్యుత్తు సరఫరా ఆఫీసు సహాయకంగా ఉన్నటువంటి కార్మికులకు గతంలో ఇస్తున్న వేతనం కంటే పెంచి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు అధికారులు ఈ విషయం వారి దృష్టికి తెస్తే తమకు తెలియదన్నట్లు పై అధికారుల నిబంధనలో పాటిస్తున్నామని చెప్పడం విడ్డూరంగా ఉందని మాతో పని చేయించుకునే అధికారులు మాకు న్యాయం చేయకుంటే ఎవరు చేయాలని కార్మికుల సందర్భంగా ప్రశ్నించారు అధికారుల వైఖరికి నిరసనగా రేపటినుండి అన్ని రకాల కార్మికులు వారి విధులు బహిష్కరిస్తున్నామని కార్యదర్శి గారికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో నరేష్, ప్రశాంత్, సఫీ, బద్రీ,రాముడు, నాగేశ్వర రావు, లక్ష్మి,మాధవి, మూకీ రంగస్వామి, అరవింద్, రంగస్వామి,

## ఇంధన పొదుపుపై సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఆదర్శ నిర్ణయం..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 15 (అఖండ భూమి న్యూస్):** పూణే నుంచి బెంగళూరుకు ఇండిగో ఎకానమీ క్లాస్లో మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ప్రయాణించారు. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో, ఇంధన పొదుపుపై ప్రధాని మోదీ పిలుపుకు మద్దతుగా నిర్ణయం తీసుకున్నాడు. దేశ ప్రయోజనాల కోసం సామాన్యుడిలా ప్రయాణించి ఆదర్శంగా నిలిచిన మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్.

## కాటన్ దొర పై అభిమానం చాటుకున్న జనసేన నాయకుడు



**కాత్రేనికోన మే 15 అఖండ భూమి న్యూస్:** కాత్రేనికోన మండలం చెయ్యేరు జనసేన పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఉప సర్పంచ్ త్సవటపల్లి బి.వి.నారాయణ స్వామి అపర భగీరథుడు సర్ ఆర్థర్ కాటన్ దొర పై అభిమానాన్ని చాటుకున్నారు. కాటన్ 223 వ జయంతి పురస్కరించుకొని కాత్రేనికోన, ముమ్మిడివరం అన్న క్యాంటీన్లలో ఉచిత భోజన సదుపాయం కల్పించారు. జనసేన పార్టీ నాయకులతో కలిసి పేదలకు భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుక నిర్వహించారు. కాటన్ దొర లేకుంటే కోనసీమ కు నీరు, తినడానికి తిండి ఉండేది కాదని ఆ మహాశయుడి దయతో ఈ రోజు కోనసీమ ప్రాంతంలో కరువు కాటకాలు లేకుండా సస్యశ్యామలంగా ఉందన్నారు. ఆ మహానుభావుడిని భావితరాలు గుర్తుంచుకునేలా చెయ్యేరు గ్రామంలో గ్రామస్తులంతా కలిసి విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మోకా బాల ప్రసాద్, భీమాల సూరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవ విద్యార్థులతో వై పాలెం పులకింత





**మే 15 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం,ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో 10వ తరగతి టాప్ విద్యార్థులు,ఎన్ సీసీ మరియు స్కౌట్స్ విద్యార్థులతో వై పాలెం పుర వీధుల్లో ఘన విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. "అద్భుతం... అద్భుతం..." అనే నినాదాలతో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా ర్యాలీ పట్టణ ప్రజలను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది,మండల విద్యాశాఖాధికారులు ఆంజనేయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.ఈ ఏడాది 10వ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థిని 587 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాల టాపర్గా నిలవడం పాఠశాలకు గర్వకారణమైంది. ఈ సందర్భంగా ఆంజనేయులు,మల్లు నాయక్ మాట్లాడుతూ 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక,నిరంతర పర్యవేక్షణ,ఉపాధ్యాయుల అంకితభావం వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోరని నిరూపించారని పేర్కొన్నారు.విద్యార్థులు ఇదే పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాసీం మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషి,ప్రత్యేక స్టడీ క్లాసులు,విద్యార్థుల క్రమశిక్షణతో ఈ విజయాన్ని సాధించగలిగామని తెలిపారు.తల్లిదండ్రుల సహకారం కూడా ఎంతో ఉపయోగపడిందన్నారు.అనంతరం టాప్ విద్యార్థులను ఘనంగా అభినందించి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎం ఎస్ చైర్మన్ రసూల్ ఖాన్ ఉపాధ్యాయులు,బాధరయ్య,శివశంకర్ నాయక్, బ్రహ్మయ్య,సోమశేఖర్ శ్రీనివాస్,దాతలు,విద్యార్థులు,తల్లిదండ్రులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో పాత చట్టాన్ని కొనసాగించాలి



**యర్రగొండపాలెం మే 15 (అఖండ భూమి న్యూస్):** ఉపాధి కూలీలకు నష్టం చేసే విబి జి-రామ్-జి చట్టాన్ని రద్దు చేసి, పాత చట్టాన్ని కొనసాగించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కెవి కృష్ణ గౌడ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు యర్రగొండపాలెం వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఏపీవో శైలజకి వినతి పత్రం అందజేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి కేంద్ర ప్రభుత్వం జి జి రామ్ జి పేరు పెట్టడం జరిగింది. అలాగే జాతీయ గ్రామీణ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకున్నదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి నక్క తిరుపతయ్య, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, సీపీఐ మండల కార్యదర్శి సాంబశివరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యోగయ్య, గోరంట్ల రవణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేక ప్రమాదవశాత్తు బావిలో పడిన వ్యక్తి మృతి



**మాచవరం మే 15 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలోని వ్యక్తి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. మాచవరం ఎస్సై పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా త్రిపురారం మండలం నీలి గూడెం గ్రామానికి చెందిన వరదల విశ్వనాథం (55) గత సంవత్సర కాలం నుండి మతిస్థిమితం లేక అక్కడ ఇక్కడ తిరుగుతూ ఉండేవాడిని 15వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలో చెరువుకు వెళ్ళు దారిలో బొడ్డు సాహెబ్ నేల బావిలో శవమై కనిపించాడు .శవాన్ని గుర్తించిన గ్రామానికి చెందిన శివమణి అనే వ్యక్తి దాన్ని బయటకు తీయగా అతని జేబులో ఆధార్ కార్డు ఆధారంగా బంధువులకు సమాచారం అందజేశారన్నారు. మృతుడి అన్న కొరదల వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్సై పవన్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు

## ఓవర్ లోడుతో ప్రయాణిస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్ఐ సాంబశివరావు




**(పుల్లల చెరువు మే 15 (అఖండ భూమి న్యూస్):** ఆటోలు, ట్రాక్టర్ల, వాహనాల్లో ఓవర్లోడుతో ప్రయాణికులను ఎక్కించుకుని ప్రయాణం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సాంబశివరావు హెచ్చరించారు. మండల కేంద్రంలోని క్రాస్ రహదారి వద్ద ఆయన వాహనాలు తనిఖీ చేశారు. ఆటోలు, వాహనాల్లో కూలీలను తరలిస్తుండగా డ్రైవర్లు, కూలీలకు అవగాహన క ల్పించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు తీసుకుంటామని డ్రైవర్లను హెచ్చరించారు. కూలీలు ఎక్కువమంది ఒకే ఆటోలో వె ళ్లకూడదని, దూర ప్రాంతాలకు చిన్న చిన్న వాహనాలలో ప్రయాణాలు చే యడం సరైంది కాదన్నారు. చిన్నపిల్లలను ఆటోలలో ఎక్కించుకుని పనికి తీసుకెళితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# మీరు చిరంజీవిలా బంగీ జంపింగ్ చేయాలనుకుంటున్నారా.. మన దేశంలో బెస్ట్ ప్లేసెస్ ఇవే..











రోటీన్ లైఫ్ బోర్ కొడుతోంది.. డిఫరెంట్ గా జీవితంలో కొంత సమయం అయినా గడపాలని కోరుకుంటున్నారా... ఉత్తేజకరమైన సంఘటనలను అనుభవించాలనుకుంటే.. భారతదేశంలో మీకు అనువైన ప్రదేశాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా ధైర్యసాహస కార్యక్రమాలను ఇష్టపడేవారు బంగీ జంపింగ్ చేయాలనీ భావిస్తారు. అటువంటి వారు మన దేశంలో ఈ ప్రదేశాలను తప్పక సందర్శించాలి. ఇవి మీ ప్రయాణ ఆనందాన్ని రెట్టింపు చేస్తాయి. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు.

1 / 7

భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది. భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది.

2 / 7

రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు. రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు.

3 / 7

లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు. లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు.

4 / 7

గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది. గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది.

5 / 7

బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు. బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు.

6 / 7

గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది.


# ప్రమాదపు అంచులలో విద్యుత్ స్తంభాలు

## పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు

## ఆందోళన చెందుతున్న ప్రయాణికులు







**వెల్దుర్తి మే 15 (అఖండ భూమి) :** వెల్దుర్తి మండల పరిధిలోని రామళ్లకోట రోడ్డులో బ్రహ్మగుండం సమీపంలోని ఎర్ర చెరువు వద్ద విద్యుత్ స్తంభాలు ప్రమాదకర స్థితిలో ఉండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వందలాది వాహనాలు, పాదచారులు సంచరించే ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఈ విద్యుత్ స్తంభాలు ఎప్పుడైనా కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. ఎర్ర చెరువులో జరుగుతున్న అక్రమ మట్టి రవాణా కారణంగా విద్యుత్ స్తంభాల చుట్టూ భారీగా మట్టి తవ్వకాలు జరిపినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో స్తంభాల పునాదులు బలహీనపడి, స్వల్ప గాలి వానలకే ఒరిగిపడే ప్రమాదం నెలకొంది. చెరువు గుండా వెళ్లిన విద్యుత్ లైన్ కూడా ప్రమాదకరంగా మారిందని, ఏ క్షణంలోనైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ప్రత్యేకంగా వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో గాలి వానలు వస్తే విద్యుత్ స్తంభాలు కూలిపోయి ప్రయాణికులు, రైతులు, పాదచారులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాదకరంగా ఉన్న స్తంభాలకు తక్షణ మరమ్మతులు చేపట్టి, అక్రమ మట్టి తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదం జరిగాక స్పందించడం కంటే ముందస్తు చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# పుల్లల చెరువు మండలంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్లో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన

## ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పన

## మధ్యాహ్న భోజనం,ఉచిత కిట్లపై వివరణ





**పుల్లల చెరువు మే 15 (అఖండ భూమి న్యూస్):** జిల్లా విద్యాశాఖ అధికారులు మరియు మండల విద్యాశాఖ అధికారులు ఆదేశాలతో మండలంలో శుక్రవారం నాడు పుల్లలచెరువు తండా, ఉమ్మడివరం,శతకోడు కొమరోలుగ్రామాల యందు ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగినది.. విద్యాశాఖ అధికారి ఎం.వెంకట భాస్కర్, ఎం. జే ఇందిరా ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపుపై ప్రత్యేక అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి ప్రత్యక్షంగా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్యాబోధన జరుగుతోందని,వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు.అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు,సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పథకం ద్వారా మూడు జతల యూనిఫామ్‌లు,స్కూల్ బ్యాగ్,ఒక జత బూట్లు,రెండు జతల సాక్సులు,ఒక బెల్టు,టెక్స్ట్ పుస్తకాలు,నోటు పుస్తకాలు తదితర వస్తువులతో కూడిన కిట్లు ఉచితంగా అందిస్తున్నట్లు వివరించారు.ఈ అవకాశాలను వినియోగించుకొని పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.ఈ ఎన్రోల్మెంట్ డ్రైవ్‌లో 1వ తరగతి నుండి పదవ తరగతి వరకు అవకాశాలు కలిగి ఉన్నాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు..

# ముంగర్లపాలెం, కోదులపాలెంలో ఘనంగా 'కిశోరి వికాసం'

## -బాలికల సమగ్ర ఎదుగుదల, నైపుణ్యాల వెలికితీతకై ప్రత్యేక వేసవి శిక్షణ శిబిరం

## -ఆత్మవిశ్వాసం, ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించిన ఐసీడీఎస్ సూపర్వైజర్ సత్యవతి





**గొలుగొండ మే 15 (అఖండ భూమి న్యూస్):** సమగ్ర శిశు అభివృద్ధి సేవల (ఐసీడీఎస్) ఆధ్వర్యంలో గొలుగొండ మండలం ముంగర్లపాలెం, కోదులపాలెం గ్రామాలలో గురువారం 'కిశోరి వికాసం' వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. కిశోర బాలికల సమగ్ర ఎదుగుదల, ఆరోగ్యం, మరియు వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసే ఉద్దేశంతో ఈ ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐసీడీఎస్ సూపర్వైజర్ సత్యవతి మాట్లాడుతూ వేసవి సెలవులను విద్యార్థినులు వృథా చేసుకోకుండా, ఇలాంటి శిక్షణ కార్యక్రమాల ద్వారా ఆత్మవిశ్వాసాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా కిశోర బాలికల ఆరోగ్యం, పౌష్టికాహారం, మరియు వ్యక్తిగత పరిశుభ్రతపై ఆమె పలు అవగాహన విశేషాలను పంచుకున్నారు. ఈ శిక్షణ శిబిరంలో అంగన్వాడీ కార్యకర్తలు రాజేశ్వరి, జయలతో పాటు ఐసీడీఎస్ సిబ్బంది, స్థానిక మహిళలు, మరియు పెద్ద సంఖ్యలో బాలబాలికలు పాల్గొన్నారు. శిక్షణలో భాగంగా పిల్లలకు నిర్వహించిన పలు ఆటపాటలు, సృజనాత్మక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# కేంద్రీయ విద్యాలయ ఏర్పాటు వెనుక ఎంతో కృషి ఉంది : ప్రత్తిపాటి

## మంత్రిగా ఉన్నందువల్లే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వేగంగా అనుమతులు, నిధులు సాధించగలిగాను.

## ఇర్లపాడు కేంద్రీయ విద్యాలయానికి రూ.50లక్షలతో నిర్మించిన సీసీరోడ్డును ప్రారంభించిన ప్రత్తిపాటి.

## 33, 29 వార్డుల్లో రూ.43.50 లక్షలతో నిర్మించే సీసీరోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.







**చిలకలూరిపేట మే 15 (అఖండ భూమి న్యూస్):** కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కుతుందని, ఆనాడు మంత్రిగా ఉన్నందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వేగంగా అనుమతులు, నిధులు మంజూరయ్యేలా చూసి, కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థను నియోజకవర్గానికి తీసుకురావడం జరిగిందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. నాదెండ్ల మండలం ఇర్లపాడులోని కేంద్రీయ విద్యాలయాన్ని అనుసంధానిస్తూ, స్థానిక ఆర్‌డబీ రహదారి వద్ద నుంచి రూ.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రత్తిపాటి శుక్రవారం ప్రారంభించిన అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. అంతకుముందు పట్టణంలోని 33వ వార్డులో రూ.35 లక్షలు, 29వ వార్డులో రూ.8.50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు. సంక్షేమ పథకాలతో పాటు.... ప్రజలకు అవసరమైన అభివృద్ధిని సకాలంలో వారికి అందిస్తున్నామని, తాగునీరు, రోడ్లు, వీధిలైట్లు, పారిశుధ్యం వంటి కనీస వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పట్టణంతో పాటు, అన్ని గ్రామాల్లో ఎక్కడా రోడ్ల సమస్య లేకుండా చేస్తున్నామన్నారు. ప్రభుత్వం తమకు అందించే మౌలిక వసతుల్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు.. వాటి నిర్వహణను ప్రజలు తమ బాధ్యతగా భావించాలని ప్రత్తిపాటి సూచించారు. ఇష్టానుసారం రోడ్లు, డ్రైనేజ్ లు పాడుచేసినా. తాగునీటి పైపులు.. విద్యుత్ స్తంభాలు, వీధిలైట్ల ధ్వంసం వల్ల అంతిమంగా నష్టపోయేది ప్రజలేనని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, షేక్ మస్తాన్ వలి, పూసల హరిబాబు, కుమీర్, కరీముల్లా, సతీష్, తోట బ్రహ్మస్వాములు, ముకిరి వీరంజీ, మాజీ సర్పంచి కోటేశ్వరమ్మ, టీడీపీ నాయకులు నాగేశ్వరరావు, లింగయ్య, హనుమంతరావు, ఉపేంద్ర, సిగయ్య, జయప్రసాద్, జనసేన నాయకులు రమణయ్య, కమ్మ శ్రీనివాసరావు, జ్యోతి, అంజిబాబు, టారిష్, అనిల్, కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చెరుకుపల్లి జెడ్పీహెచ్ హైస్కూల్‌లో ఘనంగా 'కిషోరి వికాసం' కార్యక్రమం: లైంగిక దాడులు, పునరుత్పత్తి ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన





**చెరుకుపల్లి. మే 15 (అఖండ భూమి న్యూస్):** పంచాయతీ పరిధిలోని జెడ్పీహెచ్ హైస్కూల్ నందు శుక్రవారం 'కిషోరి వికాసం' కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐసీపీఎస్ (×.జ్యూ.వా) డిపార్ట్‌మెంట్ ప్రతినిధి సరస్వతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, సమాజంలో బాలలపై జరుగుతున్న లైంగిక దాడులు, వాటిని అరికట్టే విధానాలు మరియు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై సుదీర్ఘంగా వివరించారు. ఎవరైనా లైంగిక దాడులకు గురైనా లేదా ఇబ్బందులు ఎదుర్కొన్నా భయపడకుండా తక్షణమే టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఆమె పిల్లలకు పిలుపునిచ్చారు. అనంతరం ఐసీడీఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి మాట్లాడుతూ, కిషోర ప్రాయంలో పిల్లలు ఎదుర్కొనే శారీరక మార్పులు, పునరుత్పత్తి ఆరోగ్యం మరియు బిడ్డ పుట్టినప్పటి నుండి తీసుకోవాల్సిన పోషకాహార జాగ్రత్తల గురించి సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ సదస్సులో జూనియర్ ఏఎన్ఎం జి. వర్జీనియా దేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయ భాస్కర్, స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# విడుదలకు ఆ హీరో కొత్త సినిమా.. థియేటర్లలో ఆడియన్స్ చూస్తారా?




ఈ మధ్యకాలంలో కొంతమంది హీరోల ప్రవర్తన.. వారి కెరియర్ పై పడుతోంది అనడంలో సందేహం లేదు. ముఖ్యంగా వీరి సినిమాల సంగతి పక్కన పెడితే.. నిజజీవితంలో వీరు చేస్తున్న పనులు ప్రజలలో వ్యతిరేకతను కలిగిస్తున్నాయి. ఈ క్రమంలోనే గత ఏడాది అభిమానిని హత్య చేసిన కేసులో హీరో దర్శన్ ఇటు ప్రజలు అటు ప్రేక్షకుల నుంచి ఏ రేంజ్ లో వ్యతిరేకత ఎదుర్కొంటున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇటీవల ఆయన సినిమా విడుదలవగా ఆ సినిమాను థియేటర్లలో ఫ్లాప్ చేసి ఆయనపై ఉన్న వ్యతిరేకతను నిరూపించారు. ఈ సంవత్సరం అత్యంత పేరు తెచ్చుకున్నవాళ్లు వీళ్లే గురూ..! అయితే ఇప్పుడు అలాంటి ఒక హీరో సినిమా థియేటర్లలోకి రాబోతోంది..ఆయన చేసిన పనికి ఇప్పటికే ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరి అలాంటి ఆయన సినిమాను థియేటర్లలో ఆడియన్స్ చూస్తారా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అసలు విషయంలోకి వెళ్తే.. గత ఎనిమిది సంవత్సరాల క్రితం ఒక 10 మంది దుండగులు ఒక మలయాళ హీరోయిన్ పై లైంగిక దాడి చేసిన విషయం అప్పట్లో సంచలనం సృష్టించింది. అయితే ఈ దాడిని ఈరోజు దిలీప్ ప్లాన్ చేశారు అని అప్పట్లో కేసు కూడా ఫైల్ చేశారు. అంతేకాదు మూడు నెలల పాటు జైలు శిక్ష అనుభవించిన దిలీప్ బెయిల్ మీద బయటకు వచ్చారు. కానీ దాదాపు 8 ఏళ్ల పాటు ఈ కేసు విచారణ జరిగింది. అయితే ఇటీవల ఎర్నాకులం ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టు.. దిలీపే ఈ దుర్ఘటనను ప్లాన్ చేశాడు అనడానికి సరైన ఆధారాలు లేవు అని నిర్దోషిగా భావిస్తూ క్లీన్ చిట్ ఇచ్చింది. ఆదర్శ కుటుంబం దసరాకే ఫిక్స్..? అలాగే మరో ముగ్గురిని కూడా నిర్దోషులుగా భావించిన కోర్టు వారిని విడుదల చేసింది..ఇక మిగిలిన ఆరుగురికి 20 సంవత్సరాల కారాగార కఠిన శిక్ష విధించిన విషయం తెలిసిందే. ఇకపోతే కోర్టు దిలీప్ ని నిర్దోషిగా విడుదల చేసినప్పటికీ.. ప్రజలు మాత్రం ఈయనను నిర్దోషిగా భావించడం లేదు. దీనికి తోడు పలువురు సెలబ్రిటీలు, దిలీప్ మాజీ భార్య మంజు, అలాగే కొంతమంది హీరోలు కూడా కోర్టు తీర్పు పై అసహనం వ్యక్తం చేస్తున్నారు.. దీనికి తోడు ఇటీవల కేరళ ఆర్టీసీ బస్సులో దిలీప్ సినిమాలలో ఒక సినిమాను ప్రదర్శించగా.. మహిళలు వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. కండక్టర్ చేసేదేమీ లేక సినిమా మార్చేశారు వీళ్లు మనుషులా లేక జంతువులా? అలా ప్రజలలో హీరో దిలీప్ పై నెగిటివిటీ పెరిగిపోతున్న నేపథ్యంలో తాజాగా ఈయన నటించిన భభబ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. అసలే ఆ హీరోయిన్ కేసులో ఈయనపై పూర్తిస్థాయిలో నెగిటివిటీ పెరిగిపోయింది. ఇలాంటి సమయంలో ఈయన నటిస్తున్న సినిమా ఇప్పుడు థియేటర్లలోకి వస్తుండగా.. అసలు ఈ సినిమాను ఆడియన్స్ చూస్తారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి తోడు ఈ సినిమాలో కొంతమంది బడా హీరోలు నటిస్తుండడంతో దిలీప్ కారణంగా ఆ హీరోలపై కూడా ప్రజలలో వ్యతిరేకత ఏర్పడింది. ఏది ఏమైనా ఈ సినిమాను అసలు ప్రేక్షకులు ఆదరిస్తారా? ఈ సినిమాను సక్సెస్ చేస్తారా అని అనుమానాలను నెటిజెన్స్ వ్యక్తపరుస్తున్నారు. మరి ఈ సినిమా ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

**అలా ప్రజలలో హీరో దిలీప్ పై నెగిటివిటీ పెరిగిపోతున్న నేపథ్యంలో తాజాగా ఈయన నటించిన భభబ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. అసలే ఆ హీరోయిన్ కేసులో ఈయనపై పూర్తిస్థాయిలో నెగిటివిటీ పెరిగిపోయింది.**

# రెండో పెళ్లి తర్వాత కొత్త ప్లాన్స్ వేసుకున్న సమంత..!

తాజాగా ఆమె సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ఇప్పుడు అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది.



గత కొద్ది సంవత్సరాలుగా సమంత ఆరోగ్య పరంగా.. పర్సనల్ లైఫ్ పరంగా సమస్యలు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. మరో పక్క దర్శకుడు రాజ్‌తో ప్రేమలో ఉన్నట్టు ఎన్నో వార్తలు వచ్చాయి. ఇక వాటన్నిటికీ నిజం చేస్తూ.. సమంత ఈ నెల మొదట్లో అతన్ని పెళ్లి చేసుకుంది. ఈ క్రమంలో పెళ్లి తర్వాత.. సమంత రూత్ ప్రభు 2026 సంవత్సరాన్ని కొత్త ఆలోచనలతో.. ప్రశాంతమైన మనసుతో ఆహ్వానించడానికి సిద్ధమయ్యారు అని తెలుస్తోంది. తాజాగా ఆమె సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ఇప్పుడు అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఆ పోస్ట్‌లో ఆమె 2026కి పెట్టుకున్న లక్ష్యాలు చాలా సింపుల్‌గా.. మోటివేషనల్‌గా.. ఉండటంతో.. చాలామందికి ప్రేరణగా మారాయి. మెగా కొణిదెల ప్రొడక్షన్స్ ఏమైంది..? పెళ్లయిన తర్వాత సమంత జీవితాన్ని కొంచెం నెమ్మదిగా.. ఆలోచించి జీవించాలని అనుకుంటున్నట్లు కనిపిస్తోంది. ఎప్పటికప్పుడు విజయాల వెంట పరుగులు తీయడం కంటే.. తనకు నిజంగా అవసరమైన విషయాలపై దృష్టి పెట్టాలని ఆమె నిర్ణయించుకున్నారు. 2026 కోసం ఆమె పెట్టుకున్న లక్ష్యాలు ఏమిటంటే.. దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉండటం.. రోజూ వ్యాయామం చేయడం.. పక్కన వారితో కృతజ్ఞతతో జీవించడం.. మంచి సంబంధాలు పెట్టుకోవడం.. సమాజానికి ఏదో ఒక రూపంలో తిరిగి ఇవ్వడం.. తన అంతర్గత భావనను నమ్మడం.. స్థిరమైన పని.. స్థిరమైన అభివృద్ధి పొందడం. ఇవే లక్ష్యాలుగా పేర్కొంది సమంత. కామెడీ సీక్వెల్స్‌కి 2025 బిగ్ షాక్! ఈ లక్ష్యాలు చూస్తే.. సమంత కేవలం నటి గానే కాకుండా.. ఒక వ్యక్తిగా కూడా ఎదగాలని కోరుకుంటూ ఉందని అర్థమవుతుంది. పేరు, డబ్బు, హడావుడి కంటే మనశ్శాంతి సమతుల్యత ముఖ్యమని ఆమె నమ్ముతున్నట్లు ఈ పోస్టులో పక్కా చెబుతోంది. ఈ పోస్ట్‌తో పాటు ఆమె ప్రశాంతంగా నవ్వుతూ ఉన్న ఒక సాదా ఫోటోను కూడా షేర్ చేశారు. ఆ ఫోటో ఆమె మాటలకు అచ్చంగా సరిపోతుందని.. అభిమానులు కామెంట్లు కూడా పెడుతున్నారు. ఇక ఈ మధ్యనే కోయంబత్తూరులోని ఇషా యోగా సెంటర్‌లో కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య చాలా సింపుల్‌గా ఆమె పెళ్లి జరిగింది. తర్వాత సోషల్ మీడియాలో కేవలం తేదీతో పెళ్లి ఫోటోలను షేర్ చేసింది. పెళ్లి తర్వాత ముంబైలో.. మొదటిసారి ఈ జంట.. ఫోటోగ్రాఫర్లకు నవ్వుతూ థాంక్స్ చెప్పిన.. ఫోటోలు వైరల్ అయ్యాయి. సినిమాల విషయానికి వస్తే సమంత ప్రస్తుతం మా ఇంటి బంగారం సినిమా షూటింగ్‌తో బిజీగా ఉంది.

# భారతదేశంలో అత్యంత ధనికురాలైన నటి?



బాలీవుడ్‌తో పాటు తెలుగు, తమిళ పరిశ్రమల్లోను జూహీ చావ్లా సుపరిచితురాలు. అక్కినేని నాగార్జున సరసన విక్కీ దాదా చిత్రంలో జూహీ నటించారు. హిందీ చిత్రసీమలో పలు బ్లాక్ బస్టర్ సినిమాల్లో నటించిన జూహీ నిర్మాతగా పలు సినిమాలను కూడా నిర్మించారు. అలాగే ఐపీఎల్ లోను జూహీ పెట్టుబడులు ఎల్లప్పుడూ చర్చనీయాంశంగా ఉన్నాయి. కోల్ కతా నైట్ రైడర్స్ జట్టుపై షారూఖ్‌తో కలిసి జూహీ పెట్టుబడులను పెట్టారు. ఈ పెట్టుబడులు జూహీ చావ్లా, ఆమె భర్త జే మెహతాలను రిచెస్ట్ ఇండియన్ సెలబ్రిటీలుగా మార్చాయి. ఈ సంవత్సరం అత్యంత పేరు తెచ్చుకున్నవాళ్లు వీళ్లే గురూ..! హురూన్ ఇండియా సర్వే ప్రకారం.. జూహీ చావ్లా ఆస్తుల విలువ రూ.7,790 కోట్లు. భర్త ఆస్తులతో కలిపి నికర ఆస్తుల విలువ ఇది. అయితే 2024 నాటికి ఈ ఆస్తుల విలువ కేవలం రూ.4600 కోట్లు. 2025 హురూన్ లిస్ట్ ప్రకారం.. ఒక్క ఏడాదిలోనే రూ.3,190కోట్ల సంపదల్ని ఈ జంట అదనంగా జోడించారు. అయితే దీనివెనక జూహీ, ఆమె భర్త వ్యాపార నైపుణ్యం సర్వత్రా ఆసక్తిని కలిగిస్తోంది. సీనియర్ నటి జూహీ చావ్లా దేశంలోనే అత్యంత సంపన్న నటిగా ఏళ్లతరబడి తన స్థానాన్ని నిలబెట్టుకుంటున్నారు. ఆమె భర్త, పారిశ్రామికవేత్త జే మెహతా విజయవంతమైన బిజినెస్ మేన్ గా రాణిస్తున్నారు. రకరకాల వ్యాపారాల నుండి ఈ జంట భారీగా ఆర్జిస్తోంది. కోల్‌కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీకి షారూఖ్ తో మెహతా సహయజమాని. ఖాన్ రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్ తోను జూహీ అనుబంధం కలిగి ఉన్నారు. జూహీ చావ్లా- జే మెహతా జంట రియల్ ఎస్టేట్ రంగంలోను సుప్రసిద్ధులు. జూహీ చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉన్నారు. గత 15ఏళ్లలో అసలు సినిమాలే లేవ్. కానీ తన భర్త తో కలిసి లాభసాటి వ్యాపారాల్లో జూహీ తలమునకలుగా ఉన్నారు. దానికి తగ్గట్టే తన ఆదాయం పదింతలు పెరుగుతోంది. రియల్ ఎస్టేట్, ఐపీఎల్ సహా పలు రంగాల్లో పెట్టుబడులు అత్యంత లాభసాటిగా మారడంతో ఆస్తులు అమాంతం పెరుగుతున్నాయని కథనాలొస్తున్నాయి.

**ఈ ఇన్సిడెంట్ మీద ఇప్పుడు సోషల్ మీడియాలో గట్టిగానే చర్చ జరుగుతోంది. సింగర్ చిన్మయి లాంటి వాళ్ళు దీనిపై సీరియస్ గా రియాక్ట్ అయ్యారు.**

హైదరాబాద్ లులు మాల్‌లో జరిగిన 'ది రాజా సాబ్' సాంగ్ లాంచ్ ఈవెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. ఒకపక్క ప్రభాస్ సినిమా నుంచి వచ్చిన 'సహనా సహనా' మెలోడీ సాంగ్, నిర్మాత ఇచ్చిన క్రేజీ అప్డేట్స్ తో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అయ్యారు. మాల్ మొత్తం ప్రభాస్ నినాదాలతో దద్దరిల్లిపోయింది. ఆ క్రౌడ్ ని, అక్కడి వైబ్ ని చూస్తే సినిమా మీద ఉన్న హైప్ ఏ రేంజ్ లో ఉందో క్లియర్ గా అర్థమైంది. ఇక్కడి వరకు అంతా సూపర్. కానీ ఈవెంట్ అయిపోయాక చివర్లో జరిగిన ఒక సీన్ మాత్రం షాక్ కు గురి చేస్తోంది. ఈవెంట్ లో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచిన హీరోయిన్ నిధి అగర్వాల్ కు ఊహించని షాక్ తగిలింది. ప్రోగ్రామ్ అయిపోయాక ఆమె బయటకు వెళ్తుంటే జనం ఒక్కసారిగా మీద పడ్డారు. అప్పటి వరకు సైలెంట్ గా ఉన్న క్రౌడ్.. ఆమెను చూడగానే కంట్రోల్ తప్పింది. ఆదర్శ కుటుంబం దసరాకే ఫిక్స్..? సెల్ఫీల కోసం, ఆమెను చూడడం కోసం ఎగబడ్డారు. ఆ తోపులాటలో ఆమె నడవలేక ఇబ్బంది పడటం వీడియోల్లో క్లియర్ గా కనిపిస్తోంది. ఇక కారు ఎక్కాక కూడా జనం వదల్లేదు. అద్దాల మీద పడిపోవడం, కారును చుట్టుముట్టడం చూస్తుంటేనే హారర్ సీన్ ని తలపించింది. ఒక పబ్లిక్ ప్లేస్ లో ఒక స్టార్ హీరోయిన్ కు సేఫ్టీ లేకుండా పోవడం అంటే మామూలు విషయం కాదు. ఈ ఇన్సిడెంట్ మీద ఇప్పుడు సోషల్ మీడియాలో గట్టిగానే చర్చ జరుగుతోంది. సింగర్ చిన్మయి లాంటి వాళ్ళు దీనిపై సీరియస్ గా రియాక్ట్ అయ్యారు. ఆ వీడియోలు చూసి "వీళ్లు మనుషులా లేక జంతువులా?" అంటూ ఘాటుగా ప్రశ్నించారు. నెటిజన్లు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆ టైమ్ లో నిధి అగర్వాల్ ఎంతగా భయపడిపోయి ఉంటారో, ఎంత మెంటల్ స్ట్రెస్ ఫీల్ అయ్యి ఉంటారో అర్థం చేసుకోవచ్చు. కెమెరా ముందు నవ్వుతూ కనిపించినా, ఇలాంటి చేదు అనుభవాలు వాళ్లను చాలా డిస్టర్బ్ చేస్తాయని నెటిజన్లు అంటున్నారు. స్పిరిట్ షూటింగ్.. రాజా సాబ్ ప్రమోషన్స్..! మరికొందరు మరో విధంగా స్పందిస్తున్నారు. ఇక్కడ ఫస్ట్ బ్లేమ్ చేయాల్సింది ఈవెంట్ ఆర్గనైజర్స్ నే. ప్రభాస్ సినిమా ఈవెంట్ జనం ఏ రేంజ్ లో వస్తారో చిన్న పిల్లాడిని అడిగినా చెప్తాడు. మరి దానికి తగ్గ సెక్యూరిటీ ఏది? మాల్ లాంటి ఓపెన్ ప్లేస్ లో ఈవెంట్ ప్లాన్ చేసినప్పుడు పక్కా ప్లానింగ్ ఉండాలి కదా. కేవలం హైప్ కోసం క్రౌడ్ ని పోగేసి, వచ్చిన గెస్ట్ లకు రక్షణ ఇవ్వలేకపోతే ఎలా? అని ప్రశ్నిస్తున్నారు. బౌన్సర్లు కూడా ఆ జనప్రవాహాన్ని ఆపలేక చాలా కష్టపడ్డారు. నిధి అగర్వాల్ చుట్టూ కనీసం ఒక సేఫ్టీ సర్కిల్ కూడా మెయింటైన్ చేయలేకపోయారు. సెలబ్రిటీలను పిలిచాక వాళ్ళను సేఫ్ గా పంపించాల్సిన బాధ్యత పూర్తిగా మేనేజ్మెంట్ దే. ఇక్కడ వాళ్లు ఘోరంగా ఫెయిల్ అయ్యారని మరికొందరు అంటున్నారు. అయితే ఫ్యాన్స్ బిహేవియర్. అభిమానం ఉండొచ్చు, కానీ అది అవతలి వాళ్లకు నరకం చూపించేలా ఉండకూడదనే కామెంట్స్ కూడా వస్తున్నాయి.


## వీళ్లు మనుషులా లేక జంతువులా?








# స్పిరిట్ షూటింగ్.. రాజా సాబ్ ప్రమోషన్స్..!






రెబల్ స్టార్ ప్రభాస్ స్పిరిట్ సెట్స్ మీద ఉంది. సందీప్ వంగ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా ఫస్ట్ షెడ్యూల్ రీసెంట్ గా పూర్తైంది. ఐతే సందీప్ వంగ న్యూ ఇయర్ కోసం షూటింగ్ గ్యాప్ ఇద్దామని ముందు అనుకున్నారట. కానీ ప్రభాస్ లుక్ తో పాటు సినిమాలో విలన్ గా నటిస్తున్న వివేక్ ఓబెరాయ్ లుక్ కూడా రివీల్ అవుతుందని ఆ లుక్ తోనే కొన్ని ఇంపార్టెంట్ సీన్స్ షూట్ చేస్తున్నారట. అందుకే న్యూ ఇయర్ కి గ్యాప్ లేకుండా షూటింగ్ చేయాలని ఫిక్స్ అయ్యారట. వీళ్లు మనుషులా లేక జంతువులా? సంక్రాంతి కానుకగా రాజా సాబ్.. స్పిరిట్ షూటింగ్ లో పాల్గొనడానికి ప్రభాస్ అంతా రెడీనే కానీ జనవరిలో సంక్రాంతి కానుకగా రాజా సాబ్ రిలీజ్ అవుతుంది. ఆ సినిమా ప్రమోషన్స్ కి ప్రభాస్ టైం ఇవ్వాల్సి ఉంది. డిసెంబర్ లోనే ప్రభాస్ తన డేట్స్ మొత్తం రాజా సాబ్ ప్రమోషన్స్ కి ఇచ్చేశాడని టాక్. ఈ టైం లో సందీప్ వచ్చి స్పిరిట్ షూటింగ్ చేస్తానంటే కష్టమవుతుంది. స్పిరిట్ కోసం ప్రభాస్ అడ్జెస్ట్ మెంట్ చేస్తున్నాడట. ఓ పక్క స్పిరిట్ షూట్ తో పాటు రాజా సాబ్ ప్రమోషన్స్ కి టైం ఇచ్చేలా అడ్జెస్ట్మెంట్స్ చూస్తున్నారని తెలుస్తుంది. రాజా సాబ్ సినిమాను మారుతి డైరెక్ట్ చేస్తున్నారు. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్నారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్స్ గా నటిస్తున్న ఈ సినిమాకు థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. విడుదలకు ఆ హీరో కొత్త సినిమా.. థియేటర్లలో ఆడియన్స్ చూస్తారా? ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా.. ప్రభాస్ రాజా సాబ్ సినిమా విషయంలో రెబల్ ఫ్యాన్స్ సూపర్ ఎగ్జైటెడ్ గా ఉన్నారు. ఐతే స్పిరిట్ సినిమా కోసం రెబల్ ఫ్యాన్స్ చాలా ఆసక్తి చూపిస్తున్నారు. ఎందుకంటే యానిమల్ డైరెక్టర్ ప్రభాస్ తో ఎలాంటి సినిమా చేస్తాడా అన్న ఇంట్రెస్ట్ ఉంటుంది. స్పిరిట్ లో ప్రభాస్ ఒక పవర్ ఫుల్ పోలీస్ రోల్ లో కనిపించనున్నారు. ఈ సినిమాలో త్రిప్తి డిమ్రి హీరోయిన్ గా నటిస్తుంది. సో డిసెంబర్ ఎండింగ్ లో ప్రభాస్ స్పిరిట్ షూటింగ్ తో పాటు.. రాజా సాబ్ ప్రమోషన్స్ ని కూడా ప్లాన్ చేస్తున్నారన్నమాట. సో రెండు సినిమాలకు తన రెస్పాన్సిబిలిటీస్ చూస్తున్నాడు ప్రభాస్. ఇక ప్రభాస్ లైన్ లో ఉన్న సినిమాల గురించి చూస్తే నెక్స్ట్ ఇయర్ రాజా సాబ్, ఫౌజీ రిలీజ్ ప్లాన్ ఉండగా స్పిరిట్ ని 2027 రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. ఐతే నెక్స్ట్ ఇయర్ ఎలాగైనా కల్కి 2ని సెట్స్ మీదకు తీసుకెళ్లేలా మేకర్స్ రెడీ అవుతున్నారు. ప్రభాస్ డేట్స్ ఇస్తే కల్కి 2 పూర్తి చేసి 2028 రిలీజ్ చేసేలా ప్లానింగ్ ఉందట. ఈమధ్యలోనే సలార్ 2 కూడా ప్రభాస్ చేయాల్సి ఉంది.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559